విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

102767

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | సెప్టెంబరు ౧౫ వ తేది ౧౯౩౮ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

తూపుబజారు, హైదరాబాదు - దక్కన్.

సంపుటము ౧౧ | శా. శ. ౧౮౬౦ = శ్రీధాత సం॥ నిజభాద్రపద శు॥ ౩ గురువారము. = ౧౩ అబాన్ ౧౩౪౭ ఫ. | సంచిక ౭౫

ముసల్మానులుగూడ హిందూమతమున చేరుచుండిరి

ఆర్. రంగనాథశాస్త్రి గారు

పంజాబునందలి సాహాక్షత్రియులు తురుష్క జాతివారు. క్రీ.శ. అష్టమశతాబ్దమున వారు హిందూసంఘమునజేరిరి. శంకరాచార్యులు నవమశతాబ్దమం దవతరించిరి. ఆయననుగూర్చి వివేకానందస్వామియిట్లు నుడువుచున్నాడు. "శ్రీ శంకరాచార్యులు మొదలగు యుగాచార్యగణము జాతీయనిర్మాతలు........వారప్పుడప్పుడు బెలూచీయులు మొదలగువారిని గుంపులు గుంపులుగ నొక్కమారుమున క్షత్రియులనొనర్చిరి."

ఏకాదశశతాబ్దమందు శ్రీరామానుజస్వామి యనేకమంది ముసల్మానులకు మంత్రోపదేశమొనర్చి హిందువులుగ నొనర్చెను.

పదునెనిమిదవ శతాబ్దమున మహాత్ముడగు నానక్ అనేకమంది మహమ్మదీయులను, శిక్కు సాంప్రదాయమందు చేర్చుకొనెను. నేటికిని శిక్కులు ముసల్మానులకన్నియల వివాహమాడుచున్నారు. ఇదివరకు ముసల్మానులయిన కొందరిశిక్కులు నేడుతిరిగి శిక్కుసాంప్రదాయమున జేరి హిందువులగుచున్నారు.

జాతులనువారు హిందువులు, నానావిధములగు [illegible] లేక హిందువుల దేవమందిరముల పూజార్చనలు చేయుచుందురు. వారు ముసల్మానుకన్నియలను హిందువులుగనొనర్చి వివాహమాడుచున్నారు. పూర్వమనేక రాజపుత్రులు మహమ్మదీయమతము నవలంబించియుండిరి. పదునేడవశతాబ్దమందు రాజా అమరసింహుడు తిరిగివారలను హిందూసంఘమునజేర్చెను.

మహారాష్ట్రీయుల జాతిసంస్కరణము

పదునెనిమిదవ శతాబ్దమందు బ్రాహ్మణుడును, మహారాష్ట్రదేశపరిపాలకుడునగు బాజీరావు మహమ్మదీయులపిల్లను వివాహమాడెను. ఆమె గర్భమందు బుట్టినపుత్రునకు ఉపనయనముచేయుటకు ప్రయత్నించెను. ఆశతాబ్దమందె మొగలులు పుత్రోజీయను సైన్యాధిపతినిబంధించి బలవంతముగ ముసల్మానునిగనొనర్చిరి. అతడొక వత్సరమునకు తిరిగివచ్చి మహారాష్ట్రసైన్యమందు చేరెను. అప్పుడు సంపూర్ణస్వాతంత్ర్యము ననుభవించుచున్న పీష్వాయును, బ్రాహ్మణులు నుగలని పుత్రోజీని స్వజాతియందుజేర్చిరి. మరియొక రాజకర్మచారియగు బ్రాహ్మణుడు శత్రుహస్తముల దగుల్కొనెను. ప్రాణరక్షణార్థము మహమ్మదీయుడాయెను, తదనంతరము మహారాష్ట్ర బ్రాహ్మణు లాతనిని స్వసంఘమున స్వీకరించిరి. మరియిద్దరు బ్రాహ్మణులుగూడ ముసల్మానులైరి. పీష్వాల యాదేశానుసారము వారు బ్రాహ్మణులుగ నొనర్పబడిరని చరిత్రనుడువుచున్నది. పందొమ్మిదవశతాబ్దమున దయానందసరస్వతిస్వామికి యనేకమంది మహమ్మదీయులు శిష్యులైరి వారెల్లరును హిందూమతావలంబకులైరి.

అయోధ్యలో హిందువులు ముసల్మానులు

ఇప్పటికిని అయోధ్యా నగరప్రాంతమందలి మహమ్మదీయ స్త్రీలకుబుట్టినవారిని హిందూసంఘము గ్రహించుచున్నది. వారు దేవాలయములకేగి పూజించెదరు. మరియు సత్యమత త్రియవంశములకు జెందినపిల్లలను వివాహమాడుచున్నారు. కొన్ని వందలవత్సరములకు పూర్వము పంజాబునందు మహమ్మదీయ మతమవలంబించిన వారివంశీయులను ఆర్యసమాజమువారు హిందూధర్మదీక్షితులుగ నొనర్చియున్నారు. వారు పక్వమొనర్చిన యాహారమును భుజించుచుందురు.

ఆర్యుల ఔదార్యము

పురాతన యార్యసంఘ మత్యంత యుదారాశయములతోడ సర్వజాతులవారికిని స్వాగతమిచ్చుచుండెను. భోజన ప్రతిభోజనముల విషయమున నిషేధము నెవరును చేయకుండిరి. వర్తమానకాలమందలి హిందూసంఘ మత్యంత సంకీర్ణమై యుదారసంఘనీతిని మరచి వలయమందు దగుల్కొనిన పక్షినిబోలి పరితపించుచున్నది దినముదినమునకు నధోగతి నొందుచున్నది. మతములు, ఆచారములు, ఉత్తమమనుష్యమాది యుత్తమలక్షణములు మొదలగు తిక్కవితర్కములనటుంచి భోజన ప్రతిభోజన విషయమున నంతరము ద్వారమును దెరచి, పరమత-జాతి-కులద్వేషముల చాంతబోక హిందూసంఘోద్ధారణకు నడుములు గట్టినయెడల హిందూసంఘముద్ధరింపబడుటకు వందలకొలది వత్సరములు వేచియుండనక్కరలేదు. లేనిచో యథాపతనమే తప్పదు.

ముసల్మానులు వైష్ణవులయిరి

పదునారవశతాబ్దమున చైతన్యప్రభువు జాతిభేదముల బరిగణించకుండెను. ఆయనచే స్థాపించబడిన వైష్ణవ ధర్మమంతెల్లరును సమస్తలము నాక్రమించుచుండెను. ఆయనయొక మహోత్సాహులగు మహమ్మదీయునకు "హరిదాసు" అను నామమిచ్చి స్వీయమతమున దీసికొనెను. హరిదాసు సహపంక్తిని బ్రాహ్మణులు భుజించుట గౌరవముగ దలంచుచుండిరి. ఇటులనే చైతన్యప్రభువు అనేకమంది ముసల్మానులకు దీక్షనొసంగి హిందువులుగనొనర్చెను. "అనేకమంది ముసల్మానులు వైష్ణవులైరి. అందుకొందరు గోస్వాములను పేరబరగుటయేకాక గురుపీఠముల గూడ నధిష్ఠించిరి. కొంతమంది మహమ్మదీయ స్త్రీలు వైష్ణవధర్మదీక్షనొంది వైష్ణవీనామమున బరగుచుండిరి." అని వంగదేశచరిత్రయందు వ్రాయబడియున్నది.

ఇటులనే యనేకమంది ముసల్మానులు వంగదేశమున హిందూ ధర్మాంతర్గతులై యున్నారు. హిందూ ధర్మావలంబులగు మహమ్మదీయులలోకొంతమంది యుత్తమసాహిత్యచర్చ కవిత్వపటిమవలన శాక్తేయవైష్ణవ మతములను ప్రకాశవంతముగ నొనర్చియుండిరి. నేడు హిందూధర్మ ప్రచారకులగు హరిదాసుబాబా అనేకమంది మహమ్మదీయులకు హిందూమతదీక్ష నొసంగియున్నారు.

తానీషా రామభక్తుడు

ఆంధ్రదేశమందు నవాబు తానీషా రామచంద్రమూర్తి నారాధించుచుండెననుటయు నాయనకు శ్రీరామచంద్రమూర్తి ప్రత్యక్షమైన విషయమును రామదాసు చరిత్రవలన తెలియుచున్నది. ఇప్పటికిని భద్రాద్రిరాముని కైంకర్యము హైదరాబాదు నవాబువలననే జరుగుచున్నదను విషయమెల్లరు గమనింపదగినది.

దూదేకుల సిద్దప్ప వేదాంతి

మనదేశమున గొందరు మహమ్మదీయులిప్పటికి గురుపీఠమునధిష్ఠించి బ్రాహ్మణాది యగ్రవర్ణములతో గూడిన శిష్యమండలికి వేదాంతశాస్త్రము నుపదేశించుచున్నారను విషయము జగద్విదితమే. వీరందరును ప్రచ్ఛన్న హిందువులు. ఇటులనే మనదేశమునందు ప్రచ్ఛన్న మహమ్మదీయ సంఖ్యకూడ తక్కువగలేదు. నాలుగువందల వత్సరములక్రిందట "బ్రహ్మం" అనుపేరబరగు, త్రికాలజ్ఞుడవతరించి కందిమల్లాయపల్లెయందు పీఠమేర్పరచుకొని పండితజనుల కగాధ దుర్భేద్యమగు వేదాంతవిషయములను వాడుకభాషయందు మనోహరగీతములద్వారమున, (తత్వములు) వెల్లడించి చరితార్థుడాయెను. ఆమహామహుని శిష్యులయందగ్రగణ్యుడు సిద్దప్ప.

ఈసిద్దప్ప దూదేకుల మహమ్మదీయుడు, ఈయనభార్య, కూతురు మొదలగువారితో ఆంధ్రదేశమున పర్యటనమొనర్చి జాతిమత భేదములు ఖండించి అచలవేదాంత సిద్ధాంతము ప్రజలహృదయమందు నాటి అనేక మఠములు స్థాపించియుండెను. ఇప్పటికిని యామఠములు కలవు. ఆసిద్ధాంతమును బోధించు విరాగులు విరాగిణులు ఆంధ్రదేశమునందంతటను గలరు. వీరు జాతిభేదములను బరిగణింపరు. ఏజాతికి జెందినవానినైనను సోదరతుల్యునిగ పరిగణింతురు. త్రికాలజ్ఞులగు బ్రహ్మముగారును, ఆయనశిష్యుడు సిద్దప్పయు, అనేకమంది మహమ్మదీయులకు దీక్షనొసంగి హిందూ ధర్మావలంబులుగనొనర్చిరి.

క్రైస్తవులు హిందూధర్మమును స్వీకరించిరి

దక్షిణదేశమందు క్రైస్తవుల బాలికలను హిందువులుగనొనర్చి వివాహమాడు నొకజాతి వారున్నారు. వారుశూద్రులు. ఇటులనే గుంటూరుజిల్లాయందు కొంతమంది క్రైస్తవ తెగలవారి పిల్లలను హిందూ ధర్మావలంబులుగనొనర్చి వివాహమాడు బ్రాహ్మణేతరులున్నారు. క్రైస్తవుడు తండ్రియు హిందూ స్త్రీ తల్లిగాగల సంతానమును హిందూ ధర్మానుసారముగ పరిపాలింపబడినయెడల ఆసంతానము హిందూ ధర్మావలంబియగును. ఇంగ్లాండుదేశమందు పోర్చుగీసు దేశస్థుడగు పింటనీదొర హిందూధర్మమునవలంబించుటయేకాక, హిందూధర్మ విషయికముగు ననేక కవితలనురచించి కవిమండలియందగ్రస్థానము నాక్రమించెను.

వాత్స్యాయనుడిట్లు నిర్వచించినాడు." ఆర్యులు అనార్యులేకాక మ్లేచ్ఛులుగూడ ఋషులు కావచ్చును." గౌతమ సంహితయందిట్లున్నది. "ఓ రాజా! జాతి పూజనీయము కాదు. మంగళకరములగు గుణమే పూజనీయము. గుణవంతుడగు చండాలుని బ్రాహ్మణునిగ దేవతలుభావింతురు." గరుడపురాణమందిట్లున్నది. "భక్తులయందు ప్రకటితమగు మందు అష్టవిధ లక్షణములు ప్రకాశించుచున్నప్పుడు బ్రాహ్మణ శ్రేష్ఠుడు. అతడుముని, శ్రీమంతుడు; జితేంద్రియుడు; పండితుడని పిలువబడుచున్నాడు."

వంగదేశ చరిత్రయందిట్లున్నది. "ఏ ధర్మావలంబినైనను సనాతన ధర్మదీక్షితునిగ నొనర్చుటకు శాస్త్ర విధానము కలదు." శాస్త్రవిధి ననుసరించి యార్య ధర్మావలంబులు లక్షలకొలది విధర్మియులను-విజాతీయులను హిందూ ధర్మమందు జేర్చుకొనిరి.

(జనవాణి)

లియాన్ బ్లం,-
ఫ్రాన్సు ప్రధానమంత్రి
[వీరు సామ్యవాద సిద్ధాంతీయులు వీరు ఫ్రాన్సుదేశపు ప్రధాన మంత్రిత్వము స్వీకరించినప్పుడు కూలీల సమ్మెలు ఆదేశములో తీవ్రముగానుండె, వీరు పరిశ్రమల యజమానులపై ప్రభుత్వపు ఒత్తిడి కలిగించి కూలీల జీవితములను ఆశాపూరితములుగ జేసినారు.]

శ్రీ కృష్ణుని జీవితము

నవాబు అక్బరుయార్‌జంగ్ బహద్దరు ఉపన్యాసము

పర్యవసానము

"ఆట అణగిపోవు దిట్టమగుదెబ్బ"

౧౧ అగస్టు (౧౯౩౮) అనగా ౫ మెహరు ౧౩౪౭ ఫ.నాడు గోకులష్టమీ సందర్భమున నగరములో రాజానరసింగ రాజు బహాదరు, ఖాగీర్దారుగారి భవనమున శ్రీకృష్ణజన్మోత్సవసభ సమావేశపరుపబడినది. అధ్యక్షుడు నవాబ్ మిర్జాయార్ జంగు బహాదరు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, దివానుబహాదరు అరవముద య్యంగారు బి.ఏ బి ఎల్ ఎం.బి ఇ. గారేకాక అనాడు శ్రీకృష్ణుని జీవితమునుగురించి హైకోర్టు న్యాయమూర్తులలో నొకరగు నవాబ్ అక్బర్‌యార్జంగు బహద్దరు గారుకూడ నుపన్యసించిరి. నవాబ్ గారి యుపన్యాసము ఉదారభావపూరితమై వినువారినందరను ఆనందపరచినది. అందులోని యంశములు అనేకములు. పరిశోధనతోను సూక్ష్మవిమర్శనముతోను గూడినవి. దనరభీతిచే వివరములు వదలి శ్రీకృష్ణుని గురించి వారుచెప్పిన సంగతుల సారాంశము నీక్రింద పొందుపరుపబడుచున్నది. ఈ యుపన్యాసము ౨౦, ౨౧ మెహరు ౧౩౪౭ ఫ తారీఖులుగల "రహబరెదక్కన్" పత్రికలో సంపూర్ణముగ ప్రకటింపబడినవి. దానినుండియే ఈక్రింది యంశములు సంగ్రహింపబడినవి.

"ప్రపంచములో ననేక మతములుకలవు. వివరములలోనవి వేర్వేరైనను మూల సూత్రములలో ఆవిసమానములే. అట్టి సూత్రములలో [౧] సృష్టియంతయు ఒకగొప్పశక్తి [ఈశ్వరుని]వలన అస్తిత్వమునకు తేబడినది. [౨]ఆత్మయనునది శాశ్వతము [౩] మానవుల తరింపజేయు మహానుభావులు అప్పుడప్పుడు జన్మించుచుందురు. అట్టివారిలోని వాడే శ్రీకృష్ణుడు.

మహమ్మదీయమతము ప్రకారము పైగంబరు లెట్టివారో శ్రీకృష్ణుడు అట్టిమహాత్ముడు కనుక మహమ్మదీయులు తమ పైగంబరులపేర్లతో "అలేహస్సలాం" అను గొప్ప బిరుదమును వాడుచున్నారో అబిరుదమునే నేను శ్రీకృష్ణుని పేరుతోచేర్చి "శ్రీకృష్ణ అలేహస్సలాం" అని ఉచ్చరించుచున్నాను. హిందువులు అయనను అవతారముగా నమ్ముచున్నారు. నేమును అమహానుభావుని "నబీ"యని నమ్ముటకు సందేహించను. మహమ్మదీయ మతానుసారము, ఇతరమతములలోని మహానుభావులను కూడ అట్టి బిరుదముతో, నబీలనుగా భావించినారు. ఖురాను పవిత్ర గ్రంథమునందుగూడ ప్రతి దేశమునకును అల్లా పైగంబరులను పంపి అచ్చటి వారికి మార్గదర్శకులుగా జేసినట్లు స్పష్టముగా కలదు. కనుక శ్రీకృష్ణునిపేరు ఖురానులో లేకపోయినను వారు "నబీ"కాదనుటకువీలులేదు ఇక భేదమేమనగా, హిందువులు శ్రీకృష్ణుని "అవతారము"అనెదరు. "అవతారమను" శబ్దము మహమ్మదీయులకు క్రొత్తదిగా దోచవచ్చును. అట్లే "పైగంబరు"అనుశబ్దము హిందువులకు విచిత్రముగా దోచవచ్చును. ఈభేదము శబ్దమాత్రమేకాని మరేమియుకాదు. భావములందది ఒకటే, కనుక శ్రీకృష్ణుని జన్మోత్సవము చేయుట మహమ్మదీయులకును లాభప్రదమైనదే, తరణోపాయమే! నేటికి [౮] వందలసంవత్సరములకు పూర్వము ఒకమహమ్మదీయ మహానుభావుడు, వేలమీ అనునతడు ప్రాచీనయు గ్రంథముతో, ఒక "హదీసు" [మహమ్మదీయుల తుదిపైగంబరగు మహమ్మదుగారి మహావాక్యము]కలదు. దానినిబట్టి పురాతనకాలములో హిందూ దేశమగను "కాహాను" అనుపేరుగల "నబీ"యుండెనని చెప్పియున్నది. కనుక ఎనిమిదివందల యేండ్లకు పూర్వముకూడ హిందూదేశములో పైగంబరు లుద్భవించిరను అభిప్రాయము అకాలపు మహమ్మదీయులకుండెననుట స్పష్టముకనుక శ్రీకృష్ణుని పైగంబరుఅని నేనుఅనుట క్రొత్త విషయముకాదు. పైగంబరులందరు సమానులే. ఒకరికంటె ఒకరు ఎక్కువవారుకారు.

భగవద్గీత మహోత్కృష్టమగు గ్రంథము.ఇందలిబోధనలు, పవిత్రగ్రంథమగు ఖురానులోని బోధనలవలెనున్నవి. గీతలలో కర్మయోగము ప్రతిపాదింపబడినది. ఫలాపేక్షలేకుండ కర్మను [కర్తవ్యమును] ఆచరించుటయే అందలిముఖ్యసూత్రము. ఈవిషయమున గీతలలో నెట్టి భావములు కలవో అట్టిభావములే ఖురానునందును కలవు.

శ్రీకృష్ణుని భగవంతుడే యనుకొనుట పొరపాటని నాకు తోచుచున్నది. ఇందునకు కారణము బహుశః శ్రీకృష్ణమహాశయుని బోధనలుగల భగవద్గీతయందు కృష్ణునిమాటలు "నేను," "నేను" అని దైవముపక్షమున ఉత్తమపురుష సర్వనామములో చెప్పబడియున్నవి. ఇట్టి యభిప్రాయము సూచించుటవలన శ్రీకృష్ణునిగౌరవము తక్కువయని తలంచుటలేదు. అమహానుభావుని యౌన్నత్యమును భగవద్గీతఘంటాపథముగ చాటుచున్నది!

* * *

హిందువులు తమ మతగ్రంథములలోని ఆజ్ఞలను పాలించరని మహమ్మదీయులు దోషారోపణము చేయుదురు. "మీరు మీమతసిద్ధాంతముల నేపాటి పాలించుచున్నా"రని మహమ్మదీయులను ప్రశ్నించెదను! ఇతరుల నాక్షేపించదలచినచో మీరు (తురకలు) మీలోపము గ్రహించుడు. ఇంటగెల్చి రచ్చగెలువుడు!

నమాజు, రోజాలకంటె నీతివర్తనముముఖ్యము! నీతిలేని నమాజురోజాలు, మానవత్వము కలిగించనిచో, వ్యర్థములు

శ్రీకృష్ణగోపికా వస్త్రాపహరణకథ కల్పితమైనను కావలయును. లేదా, అంతరార్థముతో గూడినదైనను కావలయును. నాదృష్టికిఅదిరెండవవిధమైనదిగాతోచుచున్నది.గోపికలనగాభక్తురనితలంచవలయును. మన పైగంబర్ల అను యాయులగు భక్తులెట్టివారో శ్రీకృష్ణునిగోపిక లట్టివారు!

ఇట్లే అక్బరుయార్ జంగ్ గారు పైనవ్రాసిన ప్రతివిషయమునకును, మహమ్మదీయమతపవిత్ర గ్రంథమగు ఖురానునుండి సాదృశ్యవచనముల ను జూపుచు చాలఉత్సాహప్రదముగ బోధించిరి. జీవితము, మానవత్వము, ఒకేవస్తువునుపలువురు పలువిధనామములతో పేర్కొని, అవస్తువులు వేర్వేరనిభ్రమపడుట, ఇత్యాదిమహద్విషయములను, కథలతోను, ఉపమానములతోను సుబోధముగావించిరి. మహమ్మదీయ మతస్థులగువిద్వాంసులు శ్రీకృష్ణునిగురించి ఇంతకంటె ఉదారముగను, సానుభూతితోను, మర్యాదతోను ప్రసంగించుట అసంభవమని తోచకపోదు.

పర్యవసానము

తరువాత "సుబహెదక్కన్"లో ఈక్రింది వ్యాసములు ఉత్తమస్థానమున వెలువడినవి:—

౧

౨౬ మెహరు ౧౩౪౭ ఫ.

అసమర్థతా ప్రకటనము

హాఫీజ్ గులాంఅక్బరుఖాన్ సా! (ఇది నవాబు అక్బరుయార్జంగు బహాదరుగారిఅసలుపేరు) ఉపన్యాసము ఫలానిశీర్షికకలది (ఎదైతే రెండు భాగములుగా, ౨౧,౨౨ జమాదిస్సాని తారీఖులుగల "రహ బరెదక్కన్" పత్రికలోవెలువడినదో) అది ప్రశంసనీయమే అనుటలో సందేహములేదు. కానిదాని గుణదోషములనుగురించి ఎట్టి అభిప్రాయము ప్రకటించుటకు మాకుసమర్థతలేదు. సంగతిఇట్లుండగా, ఈయుపన్యాసము వినునప్పుడు శ్రోతలకుఎట్టి యానందముకలిగియుండవచ్చునో అట్టియభిరుచి మాకుకలుగలేదు. అయినప్పటికిని, ఆయుపన్యాసము మొదటినుండి చివరవరకుమేము ఉత్సాహముతో (సూక్ష్మదృష్టితోనే, బోధపడినట్లు సాధ్యముకాకయుండెను) చదివినమాట వాస్తవమే, కాని దానినిగురించి మాకేమైన నిశ్చయముతోచినచో లేదాయనుసంగతితో పనిలేదు. ఇంతే అస్సలాం అలామినల్లభాఅల్లాహ (ఇవి అరబ్బిభాషాపదములు).

౨

౨౭ మెహరు ౧౩౪౭ఫ.

రహబరెదక్కన్ (౨౧,౨౨ జమాదిస్సాని)లోని, హైకోర్టు న్యాయమూర్తి జనాబ్, నవాబ్, అక్బరుయార్జంగు బహాదరుగారి ఉపన్యాసమునకు జవాబు.

ఐసీసాహా నిజామినుండి

ఉపన్యాసకులకును మాకును మతవిశ్వాసము అలోగల భేదమువిదితమే. ప్రవక్త [మహమ్మదు]గారి నిర్యాణముతరువాత మరియొకప్రవక్త [పైగంబరు]యొక్క ఆగమనమును వారునమ్మెదరు. మేము అట్టిజానినికుఫర్ [మతద్రోహము]గా భావించుచున్నాము. ప్రతివారును తమతమ విశ్వాసములను తమవరకు ఉంచుకొనుట నిశ్చయముగా క్రమమైనపనియే. కాని ఇతరులకు వానిని సంబంధింపజేయు యత్నము చేయుట, లేక ఒప్పింపజేయ యత్నించుటనిశ్చయముగా ఆక్షేపణీయము. ఉపన్యాసకులయొక్క ఈక్రిందివిశ్వాసములు ఏమహమ్మదీయునకును ఉండజాలవు. అంతేకాదు. ఇస్లాముమతమున అట్టివిశ్వాసములకు తావులేదు. ఉదాహరణార్థము; వారన్నమాటలను చూడుడు:—

౧. "పైగంబరులలో ఒకనికంటె ఒకరికి అధిక్యతయిచ్చుట ఇస్లాము మతముప్రకారము అక్రమము." ఇదిఖురానులోని వచనమునకు విరుద్ధము [అరబీవాక్యము వ్రాయబడినది]

౨. "మహమ్మదురసూలు అలేహస్సలాము అయినట్లే, శ్రీకృష్ణుడు అలేహస్సలాము" ఇది ఖురానులోని ఆజ్ఞకుస్పష్టముగా విరుద్ధము. ఖురానులో వివరింపబడినదో, లేకప్రవక్త [మహమ్మదు] ఎవరిపేరునబీగా సెలవిచ్చినారో, అట్టివారినే ముసల్మానునబీ అనవలయును. అట్లు చెప్పబడనివానిని స్పష్టముగా నబీఅనుట మహమ్మదీయ ధర్మశాస్త్రముల ప్రకారము అక్రమము. అధర్మశాస్త్రములును, ఖురానుపవిత్ర గ్రంథమును మహమ్మదును పైగంబరులలోనుత్తముడుఅని పేర్కొనినప్పుడు మనవంటివారు అమహానుభావుని కెట్లు పాటింతురు.

౩. "ఖురానుఎట్టిదో, గీతఅట్టిదే." ఇదిఖురాను వచనమునకు విరుద్ధము (అరబ్బివచనము కలదు), అంతేకాక ఖురాను స్వవిషయమున నిట్లునక్కాణించుచుండగా,(ఇచ్చట అరబ్బి వచనములు) ఉపన్యాసకుని వాదము దోషపూరితము. తౌరీతు, బైబిలు. వంటిపుస్తకములే, ఖురానుకు శబ్దప్రమాణమును బట్టిగాని అనుమాన ప్రమాణమును బట్టికాని సాటికానప్పుడు ఇంగ పుస్తకములమాట చెప్పవలసినదేమి?

౪ దేశీయసోదరులు [హిందువులు] శ్రీకృష్ణునికి భగవంతుని పదవినిచ్చుచుండగా అపదవినుండి వారినిదింప మహమ్మదీయ మతస్థుల విశ్వాసములకు విరుద్ధముగా సిద్ధాంతము చేసి వారిని పైగంబరును చేయుట వ్యర్థప్రయత్నమును ఆయన పేరుతో సాటి మాటికి "అలేహస్సలాం" చేర్చుటయును, ఖురాను వచనములను జూపుచు [అరబ్బీవచనములు] [illegible]

విరుద్ధముగా క్రొత్త వ్యాఖ్యానము చేయుట పరిహాసాస్పదము

౫. "శ్రీకృష్ణ అలేహస్సలాం పేరు ఖురానులో లేదుకాని అందులో లేనికారణమువలన వారు నబీఅనుటలో సందేహించవలసిలేదు. మహమ్మదీయులనువారు, నూహు,ఇద్రీసు ఇబ్రాహీము, మూసా, ఈసా అలేహస్సలాములను దైవిక ప్రవక్తలని ఎట్లునమ్ముచున్నారో, అట్లే శ్రీకృష్ణ అలేహస్సలాము మహమ్మదీయులు నబీఅని విశ్వసించవచ్చును." ఈవాదము తర్కరహితము. బునాదిలేని సిద్ధాంతము తప్పుడుది. ఏలయనగా, ఎవరిపేరులు ఖురానులోను, హదీసులోను కలవో వారినే మహమ్మదీయుడు నబీఅని అంగీకరించును. పేరు వివరములేకుండ అందరు ప్రవక్తలను విశ్వసించుటకలదు. కాని అది మనకు తెలిసియున్న పేర్లుగల నబీలమగురించియే చెల్లును. అట్టివారు మహమ్మదు ప్రవక్తకు పూర్వము నబీఅయినవారుగానుండవలయును. ఇక మహమ్మదుగారు నబీఅయిన తరువాత, నేనునబీనని ఎవరైనా వాదించినచో లేక తననోటతానే చెప్పుకొనినచో, అట్టివానిని ప్రతి మహమ్మదీయుడును అబద్ధికుడనియు, దోషియనియు, అంతేకాదు, కాఫరుఅనియు నిర్ధారణచేయును!

౬. గోపికలను [ప్రవక్త] అనుయాయులను సిద్ధాంతీకరించుట, ఉపన్యాసకుని అహంభావపూరిత సిద్ధాంతము. ఇతరులమాట అటుంచినను, శ్రీకృష్ణుని ఆరాధించువారుకూడ దీనితో నేకీభవించరు. గొప్పగొప్ప జ్ఞానులకుగాని, వేదాంతులకు గాని ఇదివరకు తోచనట్టిది ఈసిద్ధాంతము ఇస్లాము ఊహామాత్రమగు మతముకాదు. ఇట్టి ఊహలకుగాని, [illegible]ములకుగాని దానిలో తావులేదు. ఇస్లాములో ఏకేశ్వరునకు అవకాశముకలదు. దీనిలో విగ్రహములకు తావులేదు; గోపికలకు అవకాశములేదు. ఇంతేసలాము. [అరబ్బి వాక్యముకలదు.]

౩.

క్షమార్పణ పత్రిక

౧ అబాన ౧౩౪౭

గులాము అక్బర్ ఖాన్ సా! హైకోర్టు న్యాయమూర్తి, సర్కారుసన్నిధికి విజ్ఞప్తి నిచ్చినాడు. దాని సారాంశము. ౨౧, ౨౨, [illegible]స్సాని తారీఖులలోరహబరెదక్కను పత్రికయందు వెలువడినవారి ఉపన్యాసము మహమ్మదీయసంఘములో మనస్తాపము కలిగించినదనియు, మతసంబంధమగు వాదవివాదములు దానివలన బయలుదేరినవనియు, తెలిసిన వారువిచారపడుచున్నామనియు, వారుతమ ఉపన్యాసములో చెప్పినవిషయములు వారి స్వమతమగు ఖాదియాని శాఖాసంబంధమగు విశ్వాసములేకాని, మహమ్మదీయ మతస్థులకు మనస్తాపము కలిగించుటగాని, వారి పవిత్రగ్రంథము నవమానించుటగాని, వారి విశ్వాసములను ఖండించుటగాని, ఇస్లాము నబీలవిషయమున అమర్యాద చూపుటగాని, వారికిష్టముకాదనియు,దీనెబరహక్కు [ఇస్లాము] మతస్థులగువారిని తన విశ్వాసములతో బంధములోనుంచవలయునను ఉద్దేశము మొదలయినవితనకుండలేదనియు, అట్లయ్యు తననోట వక్తృత్వపు ఉత్సాహములో ఏదేనిమాట వెడలినచో దానికితాను సిగ్గుపడుచున్నాననియు, ముందు ఈవిషయమున జాగరూకత, శ్రద్ధవహింతుననియు ఇత్యాది వచనములు(ఆట అణిగిపోవునట్లు దిట్టమగుదెబ్బ, [illegible] కునేమో అనుభయమున) కలవు.

'ఎంతమంచి కుంటిబహానాబు!'

౧ దైవానుగ్రహమున, [illegible] వాతావరణము తొలగి పరిశుద్ధమైనది. [illegible] యుపక్షముల వారిలోను రాజీ, ఐకమత్యము [illegible] చిహ్నములు, బోధపడుచున్నవి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

Zenana

వ్రతంచెడలేదు— సుఖముదక్కనది

ఆదర్శమైన కన్యాపునర్వివాహము

—౧—౧—౩—౬ «థః—

చతుర్వేదం వెంకటసుబ్రహ్మణ్యశర్మగారు "వ్రతము చెడ్డా సుఖము దక్కవద్దా" యను వ్యాసము వ్రాసితిరి. వ్రతము చెడెనుఅనిన పదమునకు భావమేమి? ప్రతి స్త్రీకిని నియమితమగు కర్మనువదలి వీస్మృతి, స్మృతి శాస్త్రాధారములు లేని పనియానికదా? లేనిచో వ్రతము చెడుటెట్లు?

శ్లో॥ సా చేదక్షతయోనిః స్యాద్గతప్రత్యాగతాపివా । పౌనర్భవేన భర్త్రా సా పునః సంస్కారమర్హతి.

[మనుస్మృతి ౯వ అధ్యా॥ ౧౭౬ శ్లో॥]

అని పాణిగ్రహణ సంస్కారమాత్రము జరిగి, సంయోగము గాకుండ నేని వారికి వన్యపురుషునితో పునర్వివాహము కావచ్చునని మనుధర్మశాస్త్రము తెలుపుచున్నపుడు "వ్రతము చెడ్డా" అను వాక్యము వాడుట అసమంజసమై యున్నది. ఉపసంహరించు కొనదగును.

మరియు మీరు "పగలు జరిగిన వివాహము రాత్రి కెట్లు లయ్యెను? పునర్వివాహములకు లగ్న పట్టదగలుగ లేదా?" యని ఆక్షేపించుచున్నారు. వివాహ సమయములందు అనేక అంతరాయములు సంభవించును. కొందరికి ధనలోపము, మరియొకచో సంబంధ బాంధవ్య భేదాభిప్రాయములు, యిట్టివివాహములందు సనాతన ప్రతికక్షుయులు అనగా వృథాకార్యభంగము గావించువారల మోసములు జరుగ ఆగిపోవుట తటస్థించును. అట్టిపరిస్థితులు లేనియెడల రాత్రికి లగ్నముకుదిరినయెడల రాత్రికిగాని మరియొక నాడే యగునాడు జరిగిన తప్పేమియు లేదు.

బెజవాడను జరిగిన బ్రాహ్మణులు తీసి కెళ్లినయెడల వారలకు కలిగిన నష్టమేమియు లేదు అతిథులు పెళ్లికందురు వివాహమేమియు ఆ రేడు ఇ... మీ ఆక్షేపణకు గుంకొనుటకేగాని అవసరమేమాత్రము కనుపించదు

మరియు వధూవరుల వయస్సును సృష్టి చేయుదరలెక్కించిమాది తెల్పినటుల పాఠకులకు తెల్పుచున్నాను. ఇట్టివిజయము తెలియని వ్రాతలు వ్రాయుటెందుకు? సుబ్బారావు వధువుయొక్క వయస్సు ౨౫ సంవత్సరములున్నను, వరునివయస్సు ౪౦ సంవత్సరములున్నా అయివుండ, యిట్లు భాషించుటకు ఆధారమేమి? "ఒక స్త్రీ తన నందు జన్మనమున భర్తృవియోగమేర్పడుటచే తకామునను విషయజాలకు ఎరిగితగిన యౌవన సుకుమార మన్మథాకారుని కొరకై విచారించుకొని వానినివరించి పరస్పర మైత్రి యనురాగాతిశయములు గలిగినప్పుడు వ్యవహారచట్టమునకు యిబ్బంది కలుగకుండుటకై పునర్వివాహము చేసికొనుచున్నది" అనుచున్నారు స్త్రీ తనవయస్సుకన్న పెద్దవయస్సుగల భర్తను చేపట్టుటయు పురుషుడు తనకన్న చిన్నవయస్సుగల భార్యను ద్వాహమాడుటయు ధర్మవిదితమైయున్నది అట్టితరి ఏ స్త్రీ తననిండుజవ్వనమున అభిప్రాయభేదమేమియు లేక, పరస్పర మైత్రి అనురాగాతిశయములతో వర్తిల్లెడు తనకన్న హెచ్చువయస్సుగల భర్తను చేపట్టినప్పుడు తద్వివాహమునకు ఏవిధమైన అటంకముండ నేరదు. అట్లైన, మీ ఆక్షేపణలకు తావేమియు లేదే. యౌవన సుకుమార మన్మథాకారుడు అన ౪౦ సంవత్సరముల యువకుడనయా? అయినయెడల. ముప్పదిసంవత్సరములయువతి వివాహమాడగోరినప్పుడు అట్టివయస్సుగల యువకుని చేపట్టుట ధర్మవిరుద్ధము. కావున తనకన్నమించిన వయస్సుతో ధర్మముదూరము కాక వరించినపురుషుని వివాహమాడినప్పుడు మీకింత కకమవీల కలిగెను? తన అభిప్రాయమును తెలుపజాలని ౫. ౧౦ సంవత్సరముల బాలికలను ... వివాహమాడి ... అంటగట్టుట ద్రవ్యకాంక్షచేత భర్త ... మట్టిరఘించుట, ... చేసి యుంకొకనిని వరించి వివాహమాడుట యనబడునుగాని, యిట్టి ... ప్రేమయుతమైన వివాహములనుకాదని ... కొనియాడంపవచ్చును.

ఇంకేమైన మీకు సందేహములున్న యెడల వెంకటేశ్వరరావుగారు (యింటిపేరు పూటుకూరు) గాని రుక్మిణమ్మగారుగాని తృప్తికరమైన జవాబు నొసగగలరు. తమను నీచపతిగల వరుని చేపట్టి స్త్రీయు, భార్యను చేపట్టి పురుషుడు సుఖపడెడి దంపతుల సౌఖ్యమే సౌఖ్యముకాని, యిష్టము లేకపోయినను యిరువదిసంవత్సరముల యువకునికట్టగట్టి అభిప్రాయభేదమై ప్రతిదినము దేవాసుర సంగ్రామములతో కాపురమొనర్చుటెంత సౌఖ్యము? కావున వారల ప్రణయమైత్రికి తమబోటి కాలహరణపు వ్రాతలు భంగము కలుగజేయజాలవు వారివారివయస్సులనుబట్టి ముందెంతయో జీవితవ్యవధికలదు. ఈఅసంబద్ధమైన ఆక్షేపణలతో మీపండుడిఏల? మహాశయా.

కావున మీవ్యాసరాజమందలి ఆక్షేపణల నుపసంహరించుకొనవలయునని తెలుపుచు, సనాతన వైదిక ధర్మపోషకులగు మహారాజశ్రీ పూటుకూరు వెంకటేశ్వరరావు, శ్రీమతి రుక్మిణమ్మగారలు ఈ ధర్మస్మారక వాక్యములను వినియక, వ్యాసకర్తకు సద్బుద్ధి కలుగగలందులకు దేవుని ప్రార్థించవలెనని కోరెదను. నేనుకూడా వారికి దేవుడు ఆయురారోగ్యములు కలుగజేయవలయునని కోరెద. అవధానులుగారి వ్యాసము ధాత నామస॥ అధికభాద్రపద శు॥ ౧౭లు సోమవారపు గోలకొండపత్రికలో మూడవ పేజీలో రెండవ కాలమునందు "వ్రతముచెడ్డా సుఖము దక్కవద్దా" అను శీర్షికతో కలదు.

ఇట్లు
పాతపల్లి వెంకటరామయ్యచౌదరి

—

[౨వ పేజీ తరువాయి]

లో ఉపేక్షింపదగినవి కావు. ఎట్లైననూ స్వరాజ్యము దానంతటయదే పరిష్కారమైనది నిజమేకదా [ఆరబ్బీ పదము]

౨ వీరంగసుందరాలు?, వివిధ మతములవారు కాకుండవోటు, రాజకీయవిషయములను గురించికాని, మతవిషయములను గురించికాని ఉద్యోగము చేయుచున్న సర్కారీఅధికారులు ఉపన్యసించుట వారిపనికాదు. ఇసహాక్ ఉద్యోగపద్ధతి [అఫిషియల్ పాజిషను] కును, నాబితానము విరుద్ధము. వివాదగ్రస్త విషయములకు సంబంధించిన ఇష్తిహారములు, ప్రసంగములు పత్రికలలో అచ్చువేయుట నుచితము కాదు. వీనివలన శాంతికి భంగము కలుగునను అనుమానము కలదు. స్వీకారసంపాదకులపైన నీవిషయమున జవాబుదారీ యుండవలెను.

మొత్తముమీద వచ్చిన అపద తప్పిపోయినది

—

డాక్టరు కుర్తకోటి శంకరాచార్యులవారు

మ.రా.రా శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి అర్యా,

గోలకొండపత్రికయొక్క గత సంచికయందు డాక్టరు కుర్తకోటి శంకరాచార్యులవారిరూపపటమును ప్రచురించి "వీరు హరిజనోద్ధరణమందు శ్రద్ధవహించుచున్న పీఠాధిపతులు" అని పాఠకులకు దెలిపియున్నారు. ఈ విషయము హైదరాబాదులోని ఆదిహిందూ సంఘోద్యమ చరిత్రయందలి ముఖ్యఘట్టమును స్మరణకు దెచ్చుచున్నది.

కొన్ని సంవత్సరముల క్రితము హిందూ పరిషత్సభా సందర్భమునకొరకు శ్రీ శంకరాచార్యులవారు హైదరాబాదుకువిచ్చేసి శ్రీయుత పాండురంగరావు జోషి బి.ఏ.ఎల్.ఎల్.బి.గారి భవనమున బసచేసియుండిరి. ఆ సందర్భమున ఆదిహిందూసాంఘిక సేవాసమితియొక్క ప్రస్తుతభవన నిర్మాణకార్యమునకై నాయకులు బూనుకొనియుండిరి శివశ్రేష్ఠి భాగ్యరెడ్డి వర్మగారు ఈభవనమునకు శంకుస్థాపన శ్రీ శంకరాచార్యులవారిచే జేయించుటకు ప్రయత్నించి శ్రీవారి అంగీకారమును బడసిరి. ఈవార్త ఆదిహిందువులలో వ్యాపించగనే వారందరు ఉత్సాహపూరితులై శ్రీశంకరాచార్యులవారిని పల్లకిలో వివిధవాయిద్యముల సహా నిర్దిష్టస్థలమునకు అట్టహాసముతో దీసికొనిపోవ నుద్దేశించి ప్రచండమైన ప్రయత్నము సలిపిరి. ఆనాడు మధ్యాహ్నమున నే శివశ్రేష్ఠిగారు శ్రీస్వామివారి దర్శనార్థము వారి బసకువెళ్లి అన్పుటవేయబడియుండిన జంపుఖానాపైన నిలబడిరి. ఈ విషయము స్వామివారి దృష్టికి తేబడెను, వారు కోపావేశులై తాము, తమపీఠము అపవిత్రమైనట్లు విసిగి జంపుఖానాల నన్నింటిని దీయించి శుద్ధిచేయుమని సెలవిచ్చిరి. దీనితో హతాశులు కావలసియున్న ఆదిహిందువులు శంకుస్థాపన కార్యము స్వాములవారి పవిత్రహస్తముతో జరిగిన చాలునని ఆవేశపరులైఉండిరి. ఆనాటిసాయంసమయమున జోషీగారి ఇంటిముందర ఆదిహిందువుల కోలాహలము మితిమీరియుండెను. అదవిజనులవలె వేషములువేసికొని ఆనాగరకత కాలమునాటి చిహ్నములను కొందరు ప్రదర్శించుచుండిరి కాని శ్రీస్వాములవారు పల్లకిలో రాజాలమనియు, ఉత్సవముతో ఊరేగింపు విరమించుకొనవలసినదనియు వార్తనంపిరి అందరు ఆస్థానమును అశాపూరితులై వదలిరి. కాని రాత్రి ఎనిమిదిగంటలవరకు వేచియుండినను స్వాములవారురాలేదు. తుదకువారు రాదలచుకొనలేదన్న పిడుగువంటి సమాచారముతుదకు రాగానే కంటతడిబెట్టని ఆదిహిందువుడచ్చటగానరాలేదు. అప్పుడు శేషభక్తవామనరామునుగారు ఈపవిత్రకార్యము గోస్వామిరాజా పవరాజగిర్జీ నరసింగిర్జీగారిచే నడపించి భవననిర్మాణ కార్యమునకు అయినవేల భూరివిరాళముని ప్పించి ఆదిహిందువుల నోదార్చిరి. నాటికి, నేటికి శ్రీస్వాములవారిలోగలిగిన భేదము ఇచ్చటి ఆదిహిందువులకు సంతోషప్రదముగానుండగలదు. మహాత్ముడు సెలవిచ్చినట్లు "పాపపరిహారము" నుడు, లేక ఇచ్చటి ఆదిహిందువుల పుణ్యఫలమేయనుడు శ్రీస్వాములవారు తిరిగి ఈ మధ్య హైదరాబాదుకు విచ్చేసి వారిచేజేయను దేశించబడిన శంకుస్థాపన కార్యముయొక్క ఫలితముగా నచ్చుటనిర్మింపబడిన భవనమునకు తమ పశ్చాత్తాపముతో గూడుకొనిన ప్రబోధకరమైన హితోపదేశము ఆదిహిందువులకుజేసినవో వారికి మనశ్శాంతి చేకూరగలదని మాచించుచున్నాను.

వ. న.

తెలంగాణా వార్తలు

మున్సఫీలో ఆబ్కారివారిచర్యల పై గౌడు అభియోగము

ఆబ్కారివారికి అవ్వల్ తాలూక్దారుగారి మందలింపు

బావులక్రింది తరీభూములు రివిజనులో రెండుకారులుగా నిర్ణయించుటచే రైతులవిచారము

[విలేఖరి]

సిరిసిల్ల: ౨-౧౨-౪౫ ఫ.

తహశ్శీల్దారుగారు

ఇచటితహశీల్దారుగారు ౫-౧౨-౪౫ తేదీ నుండి నెలపదిహేనుదినముల సెలవుపైన వెళ్లనున్నటులను, మరియువీరి శలవుకాలములో ఇచట పేష్కారుగారు తాత్కాలికముగా పని చేయగలరనియు తెలియుచున్నది.

రివిజన్ ప్రకటన

ఈసంవత్సరము ఈతాలూకా "రివిజన్ ప్రకటన"ఆయియుండెను. అందులో బావుల క్రిందికొన్ని తరీభూములను రెండుకారులవిగా మార్చినారని కర్షకులు ఏగుచున్నారు.

ఆబ్కారీ వేలములు

ఈవత్సరము ఈతాలూకా ఆబ్కారీవేలములులోగడ ౧౩,౧౪,౧౫ మెహరు తేదులలో కొన్నిగ్రామములు వేలామాయైవుండెను. ఇంచుమించు తొంబది గ్రామములు గత వత్సరము తక్కువపాడినందున ఆపివేయబడి మెహరు ౧౨-౪౫ తేదులు వేలముకై ఏర్పాటు చేయబడియుండెను. నాగరంజిల్లా ఆబ్కారీశాఖ మొహతెమీరుగారు అంగ్లేయులు. వీరికిగతవత్సరముకన్న ఎక్కువమొత్తములకు వేలములు పాడించవలె యునని కోరికకలదు. సిరిసిల్లలోవున్న "కొజం హౌసీజా"అను దారోగాగారిని ౨౪ ఘంటలలోగా సిరిసిల్లను వదిలిరావలసినదిగా అజ్ఞాపించి స్పెషల్ దారోగాఅను క్రొత్తవారిని ౨౫-౧౧-౪౫ తేదీన ఇచటికితోలించిరి.

సిరిసిల్లగ్రామపు గౌడులు గతవత్సరపువేలము, ౩౫౦ కి బదులు, ఈవత్సరము ౫౫౦ పాడినందున, పైస్పెషలు దారోగాగారు ఈవత్సరముకూడ గతవత్సరపు మొత్తముకే వేలముపాడుమని నిర్బంధపరచినటుల,మరియు ఈనిర్బంధము కొనసాగనట్లును, తర్వాతఎవరో పాపగౌడుఅను గౌడుని బాధించినట్లును నిన్నటిదినము పాపగౌడు తనకుకొట్టి బంధించినవారిపై మున్సఫుకోర్టులో ఇస్తెగాసా ఇచ్చుకొనెననియు తెలియుచున్నది.

పైచర్యలవల్ల గౌడులు భీతిజెంది సుమారు ౫౦-౬౦మంది అవ్వలుతాలుకదారుగారి వద్ద దరఖాస్తుపెట్టుకొనగా దయామయులగుతాలుకదారుగారు బహునిమ్మళముగా వారికష్టములను విచారించి వారికి అభయమొసగిరనియు అబ్కారీవారిని మందలించిరనియు తెలియుచున్నది.

ఈరెండుదినములలో ౮-౧౦ గ్రామముల వేలముమాత్రమే పూర్తిఅయినదనియు మరియు మిగతగ్రామములు గత వత్సరముకన్న తక్కువఇవ్వమని చెప్పినందున వచ్చినవారందరు స్వగ్రామములకు వెళ్లిరని తెలియుచున్నది.

స్పెషల్దారోగా మున్నగువారు, నేడు వేలములు పూర్తిగాని గ్రామములవైపు వెళ్లినటుల తెలియుచున్నది.

సిరిసిల్ల గౌడుల పరితాపమునుచూచి, ఇతరగ్రామముల గౌడులు ముందుతాము ఏమికష్టముల భరించవలసి వచ్చునోయని పరితపించుచున్నారు.

న్యాయవిచారణ సౌకర్యములు

ఉన్నత న్యాయస్థానమునకు రైతుల విజ్ఞప్తి

హుమ్నాబాదు, ఆబాన్ ౪

ఈగ్రామము గుల్బర్గా మరియు బీదరుజిల్లాలలో వ్యాపారమున ప్రాముఖ్యతపొంది సర్ఫ్ఖాసులో చేరినదైయున్నది.

ఇక్కడి తాలూకాఅధికారిగారికి రు ౧౦౦౦ ల దివాని అభియోగములవిచారణ హక్కున్ను ఫవుజ్దారీఅభియోగములలో మూడవదర్జాహక్కున్ను ఇచ్చియున్నారు. వీరిహక్కుకు మించిన అభియోగముల విచారణకు ౯౦ మైళ్ళదూరము నగల ఆత్రాఫు బల్దాజిల్లా న్యాయస్థానమునకు రావలసివచ్చుచున్నది. ఇదివరలో రైతులు మన వి చేసుకొనినదానిపై ఇదివరకు ముగ్గురి తాలూకాఅధికార్లకు రు ౩౦౦౦ ల దివాని అభియోగములవిచారణహక్కున్ను, రెండవదర్జా ఫవుజ్దారీ హక్కున్ను, ఇచ్చియుండిరి. కాని వారిలు ఈతాలూకాలోనుండి మారుటచే హక్కులు వారికిమాత్రమేచెందినవి. ప్రస్తుతము ఇక్కడ తాలూకాఅధికారిగా పనిచేయుచున్నవారికి కూడా పైవారలకువలెనే విచారణహక్కులు ఒసంగబడుటకు గ్రామరైతులు ఎన్నియోపర్యాయములు మనవిపత్రముల పెట్టుకొనిరి. కాని, ఇంతవరకు ఫలితమేమియు గోచరముకాలేదు. ప్రస్తుతము తాలుకా అధికారిగా పనిచేయుచున్నవారుకూడా అనుభవశాలురును చట్టములనెరింగినవారును అయివున్నారు. ఇటీవలనే మరిరెండు ప్రధాన [మున్సఫీ] న్యాయస్థానములు ఏర్పడినటులను వీటి ప్రధానస్థానములను ఆత్రాఫుబల్దాజిల్లానే ఏర్పాటు గావింపనటులను తెలియుచున్నది. కాని ఈన్యాయస్థానములు హుమ్నాబాదు మరియు ఖుదాగ్రామముకు దూరమునయున్నవి. హుమ్నాబాదు గ్రామన్యాయస్థానమునకు హక్కులను వృద్ధిపరచి శాశ్వతముగా మండుటల చేయుటయు, లేక హుమ్నాబాదు, ఖుదాగ్రామములలో ప్రత్యేకముగా నొక న్యాయస్థానమును నియమించుటయో చేయదగునని పైగ్రామవాసులు ఉన్నత న్యాయస్థాన (హైకోర్టు) అధ్యక్షునికి ఒకవిన్నపమంపుకొనిరి.

రైల్వేబస్సు శాఖవారికి మెదకు పౌరుల విన్నపము

మెహరు ౨౨వ తేదీ మెదకుపురజనులయొక్క జమాయత్యమున మౌల్వీ సయ్యదుఅహమదు పాషా [ఖాద్రీ] జాగీర్దారుగా, అధ్యక్షత నొకసభ జరుపబడెను, మెదకు హిందుమహమ్మదీయ సోదరులుకూడా సమావేశమైరి. సమావేశములో కొన్ని తీర్మానములు గావించి, ఆట్టితీర్మానములప్రతి రైల్వేరోడు ట్రాన్స్పోర్టుశాఖ మంత్రిగారికి పంపుకొనిరి.

ఇక్కడి రెండవ మండలాధికారియగు మౌల్వీ అలీసుఅహమదుగారిశ్రద్ధచే పూర్వపుఫొటు ఏజన్సీయందుగా కల్లు బాట వైశాల్యము హెచ్చించి, మంచికట్టడములతో జలదారులు తయారు చేయించుచున్నారు బాటవైశాల్యముచే రైతులస్థలము ఆక్రమించుకొనునుగదా! కాబట్టి ఆట్టిభూస్వాములకు తగువిలువనొసంగుచున్నారు. భూమివిలువను తగురీతిగా, న్యాయముగా భూస్వాములకు ఇప్పించుటకు స్థానిక న్యాయవాదియగు మౌల్విమఖ్దుంపాషాగారు చాలా కృషిసల్పిరి.

పాఠశాల భవన నిర్మాణము


ఇబ్రాహింపట్టణము మెహరు ౨౪౧-
వర్షములు తృప్తిగా వర్షించుచున్నవి. పైరు పంటలు మంచిస్థితిలో నున్నవి. చెరువులలో నీరు సమృద్ధిగానున్నది.

పాఠశాలభవనము నిర్మించుటకై ప్రభుత్వమువారు కొంతద్రవ్యము నిప్పించినారు.

వైద్యశాఖ ఇన్స్పెక్టరుగారు తమ ముఖ్యస్థానము మోడుతాడుఅనే గ్రామమున నియమించుకొనినారు. ఆముఖ్యస్థానము ఇబ్రాహింపట్టణములో యుండవలెనని గ్రామవాసులకోరిక

గుఱ్ఱము మొసలి పోరాటము

ఆసిఫాబాదు మెహరు ౨౮
గోదావరినదినుండి ఒక మొసలి బయటికివచ్చి, నదికిసమీపములోనున్న ఒకటవిమాదిరి చలమువద్దగ మేయుచున్న గుఱ్ఱముతోపోరాడి గుఱ్ఱమును నదిలో త్రోసివేసి.



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ నిజ భాద్రపద శు॥ ౨

గురువారము

మన సహకారశాఖ నివేదిక ౧౩౫౨—౧౩౫౩ ఫ.

— —

౧౩౫౨ ఫ. మహాసేవరు మొదలుకొని ౩౦ అమర్దాదు ౧౩౫౩ ఫ. తో అంతమగు సంవత్సరమున మనరాష్ట్రములో సహకారోద్యమము ప్రభుత్వసహకారశాఖయొక్క పరిశీలనలో ఎట్లుసాగినదియు తెలియజేయు నివేదికను మాకు పంపినందుకు ప్రభుత్వ ప్రకటన శాఖ వారికి కృతజ్ఞులము. ఈ నివేదికలో నొసగబడిన అంకెలలో వరుసగా పోయిన ఆరుసంవత్సరములనుండి మనలనేగాక ప్రపంచమంతటిని బాధించుచున్న ధరలహీనతయు, ఈప్రస్తుతయమానమగు నివేదికలో చెప్పబడినసంవత్సరమంతు అతివృష్టిచే కలిగిన నష్టమును చేరి మనరాష్ట్రపు సహకారోద్యమమునకు కలిగించిన బాధ ప్రతిఫలించుచున్నది.

ధరలు పడుటవలన సంభవించిన ఆర్థికదుస్థితి (అనగా డబ్బుకై కిటకిటలాడుట) అందరికంటె విశేషముగా కృషివృత్తిగ గలవారలను బాధించి యున్నది. ఆరేండ్లు ఈవిధముగా బాధపడుచున్న వారలకు నివేదికవత్సరములో అతివృష్టిచే పైర్లుచెడుట సంప్రాప్తించిన "గోరుచుట్టుపై రోకటిపోటే" గదా! కావున అట్లు క్రుంగదీయబడియున్న కర్షకులలో వడ్డీవ్యాపారముచేయుసంస్థలు ఎట్లుండగలవో వడ్డీవ్యాపారమే ప్రధానలక్షణముగగల మన సహకారోద్యమముగూడ వారలమధ్య అట్లేయుండెను. ఈకష్టములన్నియు చాలన[illegible] అనే[illegible] ములలో [illegible]గుకూడ జతపడెను కనుక ఈచెప్పిన కారణములు గ్రామప్రాంతములలో ఈ ఉద్యమమును మ[illegible] తిత[illegible]మగు [illegible]టు చేసినవి అని ప్రభుత్వమువారు చెప్పనలభిప్రాయము [illegible]గానున్నది

దివాలాఎత్తుకున్నను [illegible] బ్యాంకులకు సభ్యుల నుండి రావల[illegible] వడ్డీక్రింద [illegible] ను [illegible] లలో కూడ [illegible] వచ్చు [illegible] ను సమ్మ[illegible] ముకల [illegible] గొను ను బ్యాంకు

ల నిలువనిధుల (రిజర్వు) కో జమకట్టవలెవచ్చుటయు అంతేగాక పూర్వసంవత్సరములో కంటె కొంచెమెక్కువ మంద్గతిలోనున్న యాదగిరు ఉస్మానాబాదు లింగుసూరు మహబూబునగరు సూర్యాపేట నిజామాబాదు ఒన్నాడ నిర్మల్ ఖమ్మం జగత్యాల బీడు మొమినాబాదుల బ్యాంకులుకూడ కొద్దికాలములో తీర్చివేయవలసిన ఋణములను మాత్రమే ఒసగుచుండుటకు నిర్ణయించుకొనవల వచ్చుటయు "మధ్యస్థులచేఋణపరిష్కారములు చేయించుటకును బాకీలలో మునిగియున్న సంఘములను రద్దుచేయించుటకును అధికారముగలవారలు ఎక్కువజాగరూకులై తోడ్పడినచాలు ఆబ్యాంకులన్నియు దుస్థితిను డి తే[illegible]వగలవు అని రిజస్ట్రారుగారు సూచించవలసివచ్చుటయు; నివేదికలో మరియొకచోట రిజస్ట్రారుగారు సామాన్యముగ చెప్పుచు "మొత్తమురాష్ట్రములో సహకారసంఘముల సభ్యులలో దివాలా ఎత్తినవారలనుండి (సరిగా బాకీలుచెల్లించని సభ్యులసంఖ్యలో ఈదివాలా ఎత్తినవారలసంఖ్యవదవవంతుఅనిచెప్పవచ్చును) రావలసిన బాకీమొత్తములలోకూడ వవంతుమొదలుకొని సగమువరకు వసూలుకానట్లు కొట్టివేయవలసియుండునని చెప్పవచ్చును" అని తెలచవలసివచ్చుటయు; అపనమ్మకపుబాకీలనుసాధ్యమైనమట్టుకు రాబట్టుకొనుటకై రద్దుచేయబడినసంఘములసంఖ్య పూర్వసంవత్సరములోకంటె హెచ్చుటయు—వీటికంతటికిని ముఖ్యకారణము "వరుసగా ఆర్థిక దుస్థితి సెంట్రల్ బ్యాంకుల పునాదులవదగు గ్రామ పరపతిసంఘములను కృశింపజేయుట" అని నివేదికలో పేర్కొనబడినది. నివేదికలో పూర్వసంవత్సరములోకంటె ఎక్కువఋణము లపాలైనవి ౧౨౨ను, పూర్వసంవత్సరములోకంటె ఋణభారము తగ్గినవి ౧౫ దియు సెంట్రల్ బ్యాంకుల క్రిందనుండు కర్షకపరపతి సంఘములు పేర్కొనబడినవి.

కర్షకేతరసంఘములనుగూర్చిన అంకెలనిచ్చి, "పని ప్రతిసంవత్సరము మంచిమార్గమున అభివృద్ధిచెందుచున్నది" అనియు; నెలతిరుగుసరికి చేతిలో జీతములను వేయించుకొను వారలసంఘములనుగూర్చి అవి అంతకంతకు సెంట్రల్ బ్యాంకులపై ఆధారపడవ[illegible] వ అవ[illegible]రము లేనివగుచున్నవి అనియు [illegible]ట్టణపు బ్యాంకుల ను గూర్చి ఇ తవరకు వాటిఅభివృద్ధి చాలా ఉత్సాహ[illegible]కముగను న్నది అనియు—(వ్రాయగలిగిన రిజిస్ట్రారుగారు చిన్నకర్షకుని హస్తములలో రపతిన ఘుములు [illegible]రె డంచ[illegible] కత్తి[illegible]యైనది అని [illegible] [illegible]ల వ[illegible]టకు కారణములు వారుచెప్పినవి [illegible] జరగినవి (౧) నేటి సంఘ వ్యవస్థ [illegible]న్నదనగా దరిద్రునిస్థితి [illegible] [illegible]గుపడుసంతవరకు [illegible] [illegible] యు [illegible] కుని [illegible]

ఏదో యొక ఉపాయముచేత (ఉన్నదే యైనను) హెచ్చించుకొనుయత్నమే గాని తనతోడి దరిద్రమానవుని స్థితిని గూర్చి పట్టింపులేకున్నది దరిద్రులు ధనసహాయములేనిది వృద్ధికాజాలరు. అందుకు ధనమిచ్చుధనికులు కోర్కులతో మును దరిద్రుడిచ్చునప్పటికే దివాలాతీయుచున్నాడు ఇట్టివ్యవస్థకులో బడియున్న సంఘములో దరిద్రుడగు చిన్నకర్షకుడు వృద్ధికిరాగలుగుట కష్టము ఇది మొదటికారణము (౨) చిన్నరైతుల దరుమకలిసి తామే తమవృద్ధికై ఎట్లో యత్నించుదమన్నను వారలకు విద్యలేదు సంఘమునకు ప్రతినిధిగనున్న ప్రభుత్వముయొక్క ఆదాయములో ఎక్కువభాగము కర్షకులనుండి వసూలగుచున్నలో కూడ అధిభాగము నేరుగా కర్షకుల విద్యాసౌకర్యములకు ఉపక[illegible]వకపోవుచున్నది. తుదకు ఇదియు సంఘవ్యవస్థ ఒప్పుకొనుచుండుటచేతనే నిలిచియున్నది.

అయితే సంఘవ్యవస్థనంతయు ఒక్కపెట్టునమార్చుట చాలకష్టమైనపని. కానిక[illegible]ర్షకునినుండి వసూలుచేయబడు పన్నులనంతయుగాకున్నను, అందధికభాగమైనను కర్షకుని ఆర్థికస్థితి పునాదిని గట్టిచేయుటకు వినియోగించుటకు ప్రభుత్వముచాలియున్నది. కర్షకులఆదాయమును హెచ్చించుటకై ఇప్పటికంటె మంచివ్యవసాయపద్ధతులు కనుగొని వారలకుబోధించుటయు, బోధించినదానిని రైతులు తెలిసికొని స్వార్థపరుల మాయలకు లోబడకుండ స్వతంత్రులుగ జీవించగలుగుటకు వివేచనశక్తినిచ్చు విద్యనేర్పించుటయు—ఈకార్యములకై ద్రవ్యము వినియోగించబడవలసియున్నది. మఱియు కర్షకులు మంచిపద్ధతులప్రకారము సేద్యముచేయుటకు అవసరమగు మూలధనము మున్నగు మొదటి సాధనసంపత్తును సమకూర్చుపనియు, తర్వాత పండిన ధాన్యాదులను మంచిలాభకరమగు ధరలకు అమ్మపని[illegible] గల కర్షకసహకార సంఘములు ఏర్పడవలెనని రిజిస్ట్రారుగారుచేసిన సూచనయు త్వరగా అమలులో పెట్టవగిన చేయని ఇంతవరకు అట్టి సహకారవిక్రయసంఘములు లాభకరముగ పనిచేసియున్నట్లు వారు చూపించినదానిని బట్టి రుజువుకొనవలసియున్నది. ఈసూచనసుగూర్చి ప్రభుత్వమువారు క్రమముగాలోచించెదమని తమ అభిప్రాయములో చెప్పినారు. సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వమువారు ఆలోచించి దీన్నారి చదగిన విషయమిందియని మనవి చేయుచున్నాము

——

చందోద్ధారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తర రములతో [illegible]
[illegible]

[illegible]
దడువరామన్ గారు
(హైదరాబాదు ఉస్మానుగంజ్)

ధాతనామ సం॥ నిజ భాద్రపద శు॥ ౧ బుధవారము

		పల్లా [illegible] రు. అణా
[illegible]			[illegible]
గోధుమలు [illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible] కొత్తవి			[illegible]
రామసాగరాలుకొత్తవి			[illegible]
డిటో పా॥			[illegible]
చోడీలు			[illegible]
అమర్ [illegible] బియ్యం			[illegible]
[illegible] బియ్యం			[illegible]
కందులు	పెద్దవి	,,	[illegible]
కందిపప్పు	పెద్దవి	,,	[illegible]
పచ్చపెసలు		,,	[illegible]
పచ్చపెసరపప్పు		,,	[illegible]
నల్లపెసలు		,,	[illegible]
మినుములు		,,	[illegible]
మినప పప్పు		,,	[illegible]
[illegible]లవలు		,,	[illegible]
[illegible]		,,	[illegible]
[illegible]		,,	[illegible]
సెనగలు	కొత్తవి	,,	[illegible]
పుప్పు		,,	[illegible]
కపుడు		,,	[illegible]
పత్తిగింజలు		,,	[illegible]
ఆలచందలు		,,	[illegible]
ఆనుములు		,,	[illegible]
[illegible]		,,	[illegible]
తెల్లనువ్వులు		,,	[illegible]
బెల్లము		,,	[illegible]
ఎఱ్ఱ చక్కెర		,,	[illegible]
తెల్ల చక్కెర			[illegible]
వేరుశనగ గింజలు [illegible]		,,	[illegible]
[illegible]			[illegible]
మిరప కాయలు			[illegible]
చింతపండు [illegible]			[illegible]
అల్లం	౧౨ [illegible]		[illegible]
[illegible]	౪౦ [illegible]		[illegible]
పుల్లిగడ్డ	[illegible]		[illegible]
ఉల్లిగడ్డ	౧౨ [illegible]		[illegible]
వేరుశెనగనూనె			[illegible]
చింతపండు [illegible]	[illegible]		[illegible]
[illegible]			[illegible]
గడ్డినువ్వులు			[illegible]
[illegible]	[illegible]		[illegible]
[illegible]	,,		[illegible]
[illegible] పప్పు	,,		[illegible]
[illegible]	,,		[illegible]
[illegible]	[illegible]		[illegible]
[illegible]			[illegible]
సొంపు	[illegible]		[illegible]
[illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible]			[illegible]
[illegible]	,,		[illegible]
[illegible]			[illegible]
[illegible]	[illegible]		[illegible]
[illegible]	[illegible]		[illegible]
[illegible]	[illegible]		[illegible]

గోలకొండ [illegible]

[illegible]

గోలకొండగ్రంథాలయం

గ్రంథాలయసర్వస్వము

సికింద్రాబాదు పంచికను అందుకొని నారము. ఇప్పుడు సంపాదకవర్గములో సుప్రసిద్ధులగు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ. గారు, మారేపల్లి రామచంద్రశాస్త్రి గారును, అయ్యంకి వెంకటరమణయ్యగారును నున్నారు. విషయము లెందుచాలగొప్పమార్పుకనబడుచున్నది కేవలము గ్రంథాలయమునుగురించియేకాక ఇప్పుడు వివిధ్యావిషయములు, విజ్ఞానవిషయములు సమర్థులగు పండితులచే వ్రాయబడి ప్రకటింపబడినవి. రష్యాలో విద్యనుగురించి మంచివ్యాసము కలదు. బ్రిటనులో వయోజనులవిద్యనుగురించి శ్రీ జటావల్లభ పురుషోత్తముగారు చక్కనివ్యాసమువ్రాసినారు ప్రజల విద్యావిధానమునుగూర్చి శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు వాకిసమాజమును శేటమాటలతో సులభగ్రాహ్యమగునటుల బాగుగా వివరించినారు. మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు మంచి శాస్త్రచర్చలు చేసినారు. పాఠశాలలు గ్రంథాలయములు ఈ మహావ్యాసమును విర్లాండుగ్రంథాలయములు అను వ్యాసములను చదివి యానందింపదగినవి. పత్రికను విద్యావంతులును విద్యాసంస్థలును, ముఖ్యముగా ప్రోత్సహింతురని ఆశింతుము.

టేకుమాల గ్రామరైతులకు ఇంగ్లీషు విద్యాభిలాష

విద్యాశాఖవారికి విజ్ఞప్తి — ఫలితము

టేకుమాల, ఆగస్టు ౮:— ఈగ్రామము మెదకుజిల్లాలో చేరియున్నది ఈగ్రామ రైతులు మొదలగువారు చాలాకాలమునుండి ఇంగ్లీషుభాషాభ్యాసాపేక్షులై, విద్యాశాఖతో విన్నవించుకొనుటచే, విద్యాశాఖకులవారినుండి ఈగ్రామ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీషుభాషాశిక్షణముకై అనుమతినిచ్చినటుల తెలియుచున్నది.

(అజంన్యూస్)

శ్రీజగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్షస్వామివారు

మాన్వి, ౨౦-౮-౧౯౩౬:— శ్రీశ్రీ జగద్గురుశంకరాచార్య హంపీవిరూపాక్షస్వాములవారికి మాన్వి [తాలూకా] గ్రామములో విజయాద్రపదశు॥ ౧౫ రోజున పగలు ఉత్సవమున్ను వ్యాసపూజయున్ను, రాత్రికి ఉత్సవమున్ను భగవద్గీత ఏకాదశాధ్యాయమునుగురించి ఉపన్యాసమున్ను జరుగగలవు. అందరువచ్చి దర్శనతీర్థ ప్రసాదములను స్వీకరించగలరు.

సెక్రెటరీ
యస్. వెంకటనర్సయ్య

మెదకు వైద్యశాల సౌకర్యములు హెచ్చింపబడుట

మెదకు, ౨౧ సెప్టెంబరు:— ఈగ్రామమునందు మిక్కిలిగా జ్వరములు, నెలలనుండి మొదలగు వ్యాధులు వ్యాపించియున్నవి. అందువలన వైద్యశాలకు వచ్చువారల సంఖ్య హెచ్చుచున్నది. [illegible]

ప్రతాపరుద్రగ్రంథాలయ వార్షికోత్సవము

పోలీసువారి అనుమతికై యత్నము

(స్వ. వి.)
నిజామాబాదు; ౧౧-౯-౧౯౩౬:—

సింహపురి పీఠాధిపతుల రాక

వైశ్యకులసంభవులును, ఆంధ్ర ద్రావిడ, కన్నడ సంస్కృతభాషాకోవిదులును, సింహపురి కన్యకాపరమేశ్వరీ పీఠాధిపతులును నగు, శ్రీశ్రీశ్రీ గురునారాయణ ఏకాంగిస్వాములవారు యీపురమునకువిచ్చేసి. రామగోపాల్ గారి ధర్మశాలయందు బసచేసియున్నారు. స్థానిక వైశ్యబృందమువారు భిక్షలనొసగుచున్నారు. ఇంకను పారలౌకికములచే సత్కరించనున్నారు వీరు యిచ్చటనుండు అరుణ్యారు, నిర్మల ప్రాంతములకేగుదురని తెలియుచున్నది.

గ్రంథాలయ వార్షికోత్సవ ప్రయత్నములు

ప్రతాపరుద్ర గ్రంథాలయ వార్షికోత్సవము జరుగుననియు, శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి.ఎ.బి.ఎల్. గారు అధ్యక్షతవహింతురనియు, ఇదివరకు ప్రకటింపబడెను. అంతలో గ్రంథాలయ కార్యదర్శిఅగు యస్. గంగారెడ్డిగారిభార్య మరణించుట, పరస్థానికులను అధ్యక్షునిగా నియమించినచో, పోలీసువారియనుమతిపై కోవలసియుండునను నిర్బంధమేర్పడుట ఈకారణములచే ఉత్సవము ఆపివేయబడెను గ్రంథాలయ గౌరవకార్యదర్శియగు నారాయణరెడ్డి వకీలుగారు, ఉత్సవమునకై రక్షకశాఖావారికి దరఖాస్తు యిచ్చియున్నారు ఉత్తరువులభించుటతోడనే తేదీని ప్రకటించగలరు.

కస్తాలలో శ్రీకృష్ణజన్మాష్టమి మహోత్సవము

హరిజనులతో ప్రసారము


[స్వ.వి.]
కస్తాల: ౫-౧౨-౧౩౪౫:— నల్లగొండ తాలూకాలోచేరిన కస్తాలగ్రామమున బ్ర॥ చి॥ వెంకటకృష్ణయ్యశర్మ కార్యదర్శిగారి యాజమాన్యమున భక్తాగ్రేసరులు మూడుసంవత్సరముల నుండి శ్రీకృష్ణజన్మాష్టమియని, ప్రతి శని.బుధవారములు భజనయు, కార్తీకప్రతిపత్తునుండి మాసాంతరము వివిధఫలపుష్పమాలికలతో భజనయుజరుపుచు అవభృథస్నానములు చేసి అగ్రజాతివర్ణములకు శూద్రసాన్నయొక్కముగ సమారాధన జరుపుచునుండిరి. ఈసం॥రము అధికభాద్రపద బ॥౮ మంగళవారము చి॥ కేసరి వెంకటకిషనరావుఅను ౧౪ సం॥ముల విద్యార్థి తనకన్నచిన్నవారలను వెంటనిడుకొని శ్రీకృష్ణజన్మాష్టమికై తనశక్తికొలదిఆన్ని పరికరములు సమకూర్చుకొని స్వల్పకోస్తిరి, తదుపరికార్యదర్శిగారికితెలిసి సాయంత్రము ౫గం టలకు వారికి తగుసహాయమొనర్చిరి ౯గం.౫ ని, కింపులకు శ్రీస్వామివారిని పాలకిలోనిడుకొని భజనలతోను మంగళవాద్య నీరాజనములతోను మహావైభవముగా ఊరేగింపుజరిపి సుమారు ౭ గంటలకు ౯౦ మందికి మంచినజనముతో శ్రీస్వామివారిని గుడిలోప్రవేశపెట్టెరి. అక్కడ కార్యదర్శిగారు భక్తినిగూర్చి ఉపన్యసించిరి. బాలబృందమునకు విద్యాసంపత్తు నొసగుగాక యని పరాత్పరుని ప్రార్థించిరి. రా॥ కేసరరాంరావుఅను మొగిమాలిగారును, గాడెవెంకటనారాయణరెడ్డి మొ॥ కొత్వాలిగారును అల్లరులుజరుగకుండ శ్రద్ధవహించిరి. నీరాజనాంతరము హరిజనులతోసహా ప్రసాద స్వీకరణాంతరము [illegible] తో [illegible] తుముగా [illegible]

లక్ష్మీ యిన్స్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

కీ. శే. పండిత మోతీలాల్ నెహ్రూ, లాలాలజపతిరాయ్

గారలచే స్థాపితము



Lakshmi Building, Bombay

1.	మొత్తము వ్యాపారము	60000000	మించినది
2.	షేర్ ఖరీదు	1700	
3.	భీ మా ని ధి	8000000	

కమీషనుమీద అనుభవముగల ఏజంట్లు కావలెను.

వివరములకు యీక్రింది వారికి వ్రాయుడు:—

ఆర్గనైజరు229 గన్‌ఫౌండ్రి, హైదరాబాదు-దక్కన్,

Secretary, Lakshmi Insurance Co., Ltd., Fort, Bombay.

కలియుగ మత్స్యావతారము

నలూరుఘాట్ [దినార్‌గంజ్], ౧౧-౯-౩౬.

హీరాలాల్ అను నామధేయముగల సాధువొకడు తనగారడీ విద్యాబలముచేత జనులను ఆశ్చర్యసాగరమున ముంచివేసెను. కొన్నిరోజులక్రితము ఆతడువేలకొలది జనులు చూచుచుండగనే మకరాకారమునుదాల్చెను. ఇప్పుడతడు ఒకభయంకరమైన చేపఆకారమును దాల్చియున్నాడు. జనులింతవరకు కనివినియుండని ఆవిచిత్రవేషమును ధరించినాడు జనాపవాదమేమనగా హీరాలాల్ బంధువులు అతనిగురువగు నాకకామరూపియొద్దకు వెళ్లినట్లును, హీరాలాలు మనుష్యునిగమార్చుటకు ప్రార్థించినట్లునుఅందుపై గురువుగారు ఈశ్వరధ్యానముచేయ హీరాలాలు మొసలివేషములో నున్నప్పుడు చెడుపదార్థమును భుజించినాడుకొబట్టి అతనిని మనుష్యునిగామార్చుట తనశక్తికిమిచ్చినకార్యమనియు తదుపరి అనేకవిధముల ప్రార్థనలు హీరాలాల్ బంధువులు చేసినమీదట గురువుగారు మకరాకారములోనున్న హీరాలాల్‌ను పైనచెప్పబడిన చేపరూపముగా మార్చగలిగెననియు మరియు హీరాలాల్ గంగానదిలో ప్రవేశించినప్పుడు అతనిని దైవముద్ధరించుననియు ఆశీర్వచనములు పలికెను.

విజయనగర సామ్రాజ్యశతాబ్ద్యుత్సవము

విజయనగర సామ్రాజ్య శతాబ్ద్యుత్సవము హంపీలోరాబోవు క్రిస్మసు పండుగలలో జరుపబడునని తెలియుచున్నది. ఆదేసమయములో అఖిలకర్ణాటక సాహిత్యపరిషత్తుయొక్క వార్షికసమ్మేళనము నేర్పాటుచేయుటకు యత్నములు జరుగుచున్నవి. ఈసందర్భమున కవిసమ్మేళనము, సంగీతకాలక్షేపములు, వ్యాయామ ప్రదర్శనములు, కళప్రదర్శనములును జరుగునట. ఈఏర్పాటులన్నియు ఒకకమిటీ చేయుచున్నట్లు హైదరాబాదు బులెటిన్‌పత్రికవలన తెలియుచున్నది.

శ్రీకృష్ణజన్మాష్టమి

సికింద్రాబాదు, పాంపటాలంవీధిలో, రాజుసాహెబ్ చిదురాధూర్వాములుగారి ధర్మపత్రమునందున్న ఆకులరామయ్య పాఠశాలయందు పాఠశాలబాలురచే అధికభాద్రపద బహుళఅష్టమి మంగళవారమురోజు శ్రీకృష్ణుని జననమహోత్సవము అత్యైభవముగా జరుపబడినది. పాఠశాలబాలురు అలంకారము. ఒకవనదృశ్యము తయారొనర్చి అఖండభజనలు సలిపిరి.

గ్యారంటీడ్ చెట్లు,

విత్తనము

25 ప్యాకెట్ల పూల విత్తనములు 2-0-0
12 ,, ఇంగ్లీషుకూరవిత్తనములు 2-0-0
16 ,, స్వదేశీ ,, ,, 1-8-0
12 రకాల గులాబి మొక్కలు—
రూ 3 నుండి రూ 6 వరకు
12 రకాల క్రోటన్సు మొక్క ... —
రూ 4 నుండి రూ 6 వరకు
12 కొబ్బరిమొక్కలు రూ 6 నుండి
రూ 12 వరకు
నిమ్మ, నారింజ, జామ, దానిమ్మ, ఆపిల్, స్టోన్ పిచ్, సియోర్,
డజను - రూ 1-8-0
ఆర్డరుతో సగం సైకం అడ్వాన్సు పంపుడు.
ఎమ్. దేవప్ప అండ్ సన్,
పోస్టు, బెంగుళూరు సిటీ

కృష్ణజయంత్యుత్సవము

[ఒక విలేఖరి]

భువనగిరి: ౧-౯-౧౯౩౬

సువర్ణపతక బహుమానము

భువనగిరిగంజులోని శ్రీ శ్రీగురు భోగభజన మందిరము న ఈ అధిక భాద్రపద బ॥ ౮ గోకులాష్టమి శ్రీకృష్ణజయంతి మిక్కిలి వైభవముతో జరిగెను. సాయంత్రము ౧౧ గంటలకు ఈమందిరియందు మిక్కిలి అభిమానముతో శ్రద్ధ జూపుచు భజనమండలి అంకితము లో కొన్ని కీర్తనలను వ్రాసి పుస్తకముగా ప్రకటించి భజనసమాజకీర్తిని చిరస్థాయిగావించిన శ్రీయుత తోడుపు నూరి నారాయణ గుప్తగారికి మండలిసభ్యుల తరపున శ్రీయుత ఉత్పల వెంకటరావుగారు తమస్వహస్తములతో స్వర్ణపతకము బహుమానముగా నొసంగిరి.

తెల్లవారి గోపాలకాలులు జరుపుటకై శ్రీ కృష్ణుని యలంకరించుచుండ కొందరు సభ్యులు మందిరములోనికి ప్రవేశింప తొందరపెట్ట సాగిరి. భజనమండలి అధ్యక్షులగు శ్రీయుత బచ్చురామన్న గారు లోపల పనులు జరుగుచున్నవి. ఇపుడు పోవుటకు వీలులేదని చెప్పిరి. అంతటితో వారు అలిగిపోయి పూజాదికములందుగాని భజనయందుగాని పాలుగొనకుండిరి. భక్తి జ్ఞాన సంబంధమగు నీలాటియుత్సవములందిట్లు మనస్పర్థలు కలుగుట మిక్కిలి విచారకరము. కాని వందలకొలది ప్రజలు ఈయుత్సవములందు పాలుగొనుచున్నను పేరుపొందిన గొప్పగొప్ప గంజుసాహుకారులు గ్రామముసాహుకారులుమాత్రము తటస్థభావము వహించియుండిరి.

ఆకస్మికవిపత్తు

అధికభాద్రపద బ॥ ౭ సోమవారము సాయంత్రము రాదాపు ౫ గంటలకు యిద్రెగామ గంజుసమీపమునందున్న ఏదబావిలో వకకాపు వనిత యింటియందు కలహించుక బావిలోదుమికెను. అదిగని జనులు తండోపతండములుగా వచ్చి చూచుచుండ బావిలోనుండి స్త్రీ "నేను చావలేను వక గూటిఆధారమువల్ల నిలిచియున్నాను తొందరగా పైకితీయు"డని పలికెను ఒకయువకుడు తొందరపాటుతో బావిలోదిగుటకై పయినున్న బిల్లదూలము విరిగి బావికుండుయువకొయ్య నెత్తినగ్రుచ్చుకొని గొప్పగాయముకలిగెను. తరువాత రెండవయువకుడు భావియందు దిగి వారియిద్దరిని పైకి చేర్చెను. గాయపడినయువకుని ఆసుపత్రియందు చేర్చిరి. ఆ స్త్రీని పోలీసువారలు ఆమీనాకచ్చేరికి గొనిపోయిరి.

మ.ఘ.వ. నైజాము రైల్వే

ఈపత్రికలో సెప్టెంబరు 14వ తేదిన వేసినప్రకటన విషయమున ఎల్లరకు తెలియచేయుట ఏమనగా సెప్టెంబరు 18వ తారీకున బయలుదేరు బీదరుయాత్రబండి సెప్టెంబరు 25వ శుక్రవారమునాడు యీక్రిందికాలములో వచ్చును

శికింద్రాబాదు	పో.	6-15	ఉదయం
హైద్రాబాదుబి.జి.	,,	6-45	,,
మహమ్మదాబాద్ బీదరు	రా.	10-15	,,
మహమ్మదాబాద్ బీదరు	పో.	5-57	సాయ.
హైద్రాబాదుబి జి.	రా.	9-18	,,
శికింద్రాబాదు	,,	9-52	,,

మిగిలినవిషయములు యథాప్రకారమే.

హిందువులకు మహమ్మదీయులకు భోజనపుటికెట్లు హాఫ్ నాలుగుఅణాలకు శికింద్రాబాదు స్టేషనులోను, హైద్రాబాదుబి.జి. స్టేషనులోను దొరుకును.

దొంగ సారా భట్టీలు పెట్టుటచే భాగస్థులైన పోలీసుజవానులు

మెదకు. ౧౦ మెహరు

పోలీసు కానిస్టేబిలులగు నిక్కులమునకు చెందిన ఇరువురు దొంగతనముగ సారభట్టీలు పెట్టుటయు, వారలను అబ్కారి శాఖవారు స్వాధీనము చేసుకొని న్యాయస్థానమున కొప్పగించుటయు, ౧౦ మెహరు విచారణకై తేదీవేయబడుటయు గోలకొండ పత్రికా పాఠకులకు విశదమే!

౧౦ మెహరు అభియోగము విచారణను తే జనరా న్యాయాధికారిగారు ఒక్కొక్కనికి రు ౫౦౦లు జుర్మానా, మూడు మాసములు కఠిన శిక్షను. జుర్మానా చెల్లించనిచో మరి ఒకమాసము కఠినశిక్షను విధించుచు తీర్పువ్రాసిరి.

కాని ఈనేరస్థులచర్యల పుట్టుపూర్వోత్తరము తెలిసిన వానియింటికి వారములో జులక్రిందట కొందరు దాడివెడలి ఇంటితలుపును పగులగొట్టి, అతనిని బాగుగా గాయపరచిన నేరమునకై మరల అరస్టుచేయబడి ౧౦ మెహరు వరకు రిమాండులో ఉంచబడిరి. ఈఅభియోగ విచారణ ప్రత్యేకముగా జరుపబడుచున్నది.

సప్తాహము

మానిక్యనగర్ సంస్థానములో పోయిన గురువారమునుండి సప్తాహము జరుగుచున్నది. భజనలు, ప్రవచనములు, వేదబోధలు కార్యక్రమమునగలవు.

క్రొత్తగా నడవాలసిన మోటారు బస్సులు నడచు రోడ్లు

ప్రజలకు తోచుచున్న క్రొత్త అవసరములు

[illegible]సంగారెడ్డినుండి మెదుకుపట్టణముకు [illegible] మోటారు బస్సులు ౨౦ ౧౧ ర [illegible] నడిపించుచున్నారనియు కాని [illegible] గ్రామసమీపమున మోటారునిలుపు స్టేషను లేనందున ప్రయాణీకులకు చాల కష్టము కలుగుచున్నదనియు మావిలేఖరి ఒకరు వ్రాయుచున్నారు.

మెదకునుండి మోటారు ౨ వ తేదిన [illegible] రాజ్యము ఒకపెద్ద [illegible] చిన్న ఆఫీసుగదులను కట్టించవలెననియు బస్సుల రకపోకలు నిర్ణీతకాలక్రమముగా జరుగుచున్నవనియు మైలు ౧కి [illegible] కిరాయి తీసికొనుచున్నారనియు [illegible] సర్వీసు తెలుపుచున్నది.

ఇంకొకవార్త ౨౦ మొహారునాడు హనుమకొండనుండి పంపబడినవార్త ఇట్లున్నది:-

[illegible] గ్రామము బీదరుజిల్లాలో చేరియున్నది. ౨౦ మొహారు తేదినుండి సర్కారు బస్సులు ప్రారంభించినవి. ప్రథమ నిలుచుస్థలము (స్టేజ్) కొంగోలి దర్వాజావద్ద ఏర్పాటు చేసినారు. ఇక్కడనే ప్రయాణీకుల ఎక్కుటయు, సామానుమొదలగునవి చేర్చుకొనుటయు జరుగుచుండును; కాని, నిరీక్షించు ప్రయాణీకులకు కనుబడుటలేదు. ఆస్టేషనుకు ఎద్దుల [illegible] మరియే ఇతరవిధముగ గోషాస్త్రీలు మోటారుస్టేజివద్దకి రాలేరు; కావున గోషాస్త్రీలకు చాలా కష్టము సంభవించుచున్నది.

గ్రామమొత్తము ప్రజలు త్రాగుటకు, నీరుతీసు కవెళ్లు భావికూడా ఈమోటరుబస్సుల స్టేజివద్ద వుండుటచే గోషాస్త్రీలు నీరు తీసుకవెళ్లుటకు చాలా అసందర్భముగా నున్నది. ఆస్టేజీను అక్కడినుండిమార్చి మోటారు గ్యారేజివద్దనే ప్రయాణీకుల ఎగుమతిదిగుమతి జర్పిన గ్రామవాసులకును, ప్రయాణీకులకును చాలా సౌకర్యముగా వుండగలదని ఈ బస్సులశాఖను సంబంధించిన అధికారులతో గ్రామ రైతులు విన్నవించుకొనిరి.

సదాశివపల్లి

(విలేఖరి)

మహారాజబహద్దర్ వారి జాగీరులో చేరిన సదాశివపల్లి గ్రామమునకు సమీపమునయున్న చౌదరపల్లిలో ౬-౯-౩౬ వ తేదీన కురుమగొల్లల వీరప్పపండుగ జరిగినది. మరుసటిదినము బలియిచ్చెదరట. కుంభములుపోసి మేకపోతులను ౧మారు ౨౦,౩౦ జీవరాసులను బలియిచ్చుటకు సంసిద్ధులైయుండగా ఆగ్రామపటేల్లు బలినివ్వగనీయకుండా ఆపుచేసిరి. పురాతనమునుంచి జరుగుచున్న ఈదురాచారమును మాన్పించిన ఈగ్రామపటేళ్లవారికిగలిగిన భూతదయ ప్రశంసనీయము. నోరులేని జీవరాశి ప్రాణరక్షణచేసి తమయొక్క భూతదయ వెల్లడించిన సదరుపటేళ్లవారికి నామనఃపూర్వకముగా వందనములు అర్పించుచు ఈదురాచారమును యెప్పటికి జరుగకుండా చేయగలందులకు వారిని ప్రార్థించుచున్నాను.

పశువులకు నీరు, మేతలు లేవు

[ఒక విలేఖరి]

ఆరూరు ౩౦-౧౧-౧౩౪౫ ఫ.

ఈగ్రామము భువనగిరికి సమీపమున సుమారు ౧౧ మైళ్లదూరమున గలదు. ఇక్కడ వర్షములులేక పశువులకు చాలా యిబ్బంది జరుగుచున్నది. ఇంతవరకు భూమిపైన మేతపడలేదు. బావులలో నీళ్లుదొరుకుటలేదు. పునాస, మాగి చేలు యెర్రగా యెండిపోయినవి. ఇక్కడి రైతులు చాలాభయపడుచున్నారు. తమసీలురకం చెల్లించుటకు పైసకు చాలా కష్టముగానున్నది. ఇంతవరకు పశువులకు చేతిమేతనే వేయుచున్నారు.

విద్యార్థి భజనమండలి---

గణేశోత్సవపు ఏర్పాట్లు

(ఒక విలేఖరి)

హనుమకొండ: ౩౦-౧౧-౧౩౪౫

గతశుక్రవారము (౨౯-౧౧-౧౩౪౫ ఫ.) నాడు విద్యార్థి భజనమండలి పునరుద్ధారణకై విద్యార్థులందరును మాణిక్య ప్రభుమందిరమున సమావేశమైరి. మ. రా. శ్రీ గామేశ్వరరావు కౌలోజీవకీలు గారు అధ్యక్షపదవి నంగీకరించి విద్యార్థిసంఘముయొక్క యావశ్యకతను కట్టుబాట్లనుగురించి ఉపన్యసించిరి. తదుపరి ప్రతిసంవత్సరము సక్రమముగ జరుగుచున్న గణానవోత్సవమునకై చందాలు ప్రోగుచేయుటకుగాను కార్యనిర్వాహకులు నియోగింపబడిరి.

మద్యపాననిషేధ ప్రమాణము

ధన్వాడప్రతికా పఠనాలయసభ్యుల ప్రబోధఫలితము

జిల్లా మహబూబునగరంలో చేరిన గొప్ప గ్రామమగు ధన్వాడలో శ్రీఆంజనేయ పత్రికా పఠనాలయ సభ్యులుకొందరు తమగ్రామవస్త్ర నిర్మాణ నిపుణులగు పాద్మ[illegible]యులు మొదలగువారి దుస్థితినిబట్టి వారు మద్యపానమునకు వ్యయపడుట కడుశోచనీయమనియెంచి మ.ఘ.వ. శ్రీనిజాంప్రభువుగారి ఉద్దేశమగు ప్రజాసౌఖ్యమునకు మద్యపాననిషేధము ముఖ్యమనుదాని కనుకూలముగా [illegible]దేవీపూజ సందర్భమున అధికభాద్రపద శుద్ధ ౯ నాడు వ్యాసరూపకముగాబోధించిరి. అనేకులు దానిని గ్రహించి బుద్ధిపూర్వకముగా మద్యపానమును నిషేధించుటకునొప్పి పూలహారములుధరించిరి.

ఇట్లు
బాలయ్య
గౌ. కార్యదర్శి

తెలంగాణా వార్తలు

నిర్బంధ ప్రాథమిక విద్యచే నిరుద్యోగము!

వామన్ నాయక్, అక్బర్ అలీఖాన్ గార్ల చిత్తు చట్టములనుగూర్చి కొందరి భయము

వామన్ నాయకుగారును, మీర్ అక్బరుఅలీఖాన్ గారును హైదరాబాదు శాసనసభలో ప్రవేశపెట్టదలచిన నిర్బంధ ప్రాథమికవిద్యా శాసనములలో ఏదిగాని ఆమోదించబడినచో నిజాంరాష్ట్రములో నిరుద్యోగము హెచ్చుగలదని కొందరు హిందువులును, ముసల్మానులును పత్రికలకు పంపిన ఒక వాఙ్మూలముద్వారా తమభయమును ప్రకటించుచున్నారు. ఆవాఙ్మూలమునకు బాధ్యులైనవారలు చెప్పుచున్నారుగదా, విద్యవల్ల ప్రజలు ప్రభుత్వోద్యోగములలోనే చేరుటకు ప్రయత్నించుచున్నారు. అందువలన నిర్బంధ ప్రాథమికవిద్యా విధానమును ప్రవేశపెట్టినచో, నిరుద్యోగులసంఖ్య ఇంకను హెచ్చుగలదు. ఇపుడు తమతమ వృత్తిపనులను చూచుకొనుచున్న వ్యవసాయకులును, ఇతర వ్యాపారులును, నిర్బంధ ప్రాథమికవిద్యా విధానముచే ప్రభుత్వోద్యోగములను సంపాదించుటకై తమ సంప్రదాయాగతములగు వృత్తులను విడనాడగలరు. నిరుద్యోగముచే దొంగతనములు, బందిపోట్లు, ఇతరములగు నేరములు హెచ్చినట్లు బెంగాలు ప్రభుత్వమువారు చెప్పియున్నారు. మరియు ఈవిధానమును ప్రవేశపెట్టుటకై ప్రతిసంవత్సరము ౨ కోట్ల రూపాయలు ఖర్చుచేయుట అవసరము. అందుకై ప్రజలపై విద్యాపన్ను వేయుచో ప్రజలు మరింతబీదవారలగుదురు. విద్యవలన ప్రయోజనము లెన్నియున్నను అకలిగొన్నవాని తిలకవి ఎక్కువ. ఇపుడమలులోనున్న విద్యావిధానము ఈ రాష్ట్రము అవసరములకు సరిపోయినదికాదు. అట్టిదియే నిర్బంధ ప్రాథమికవిద్యచే నిష్ప్రయోజన మగును ఒడికిపోవును ౬ ఏండ్లనుండి ౯ ఏండ్లకు హెచ్చెను. రెండు చిత్తు శాసనముల కర్తలు ఆకేవాట చెప్పినారు. నిర్బంధ ప్రాథమిక విద్యావిధానమేకైనను, అమలుపరచదలచినచో ఈరాష్ట్రములో విద్యావిధాన సంస్కరణమును గురించి మెకంజీ కమిటీవారుచేసిన సూచనలను అమలుపరచి ౧౦ఏండ్లు పరీక్షించిచూడవలెను. ఇన్నియిబ్బందులు చేరియున్నవి. కాబట్టి అక్బరుఅలీఖాన్, వామన్ నాయకుగార్ల శాసనములను, ప్రభుత్వమువారు ఆమోదించరాదని ప్రకటనకర్తలు కోరుచున్నారు.

ఆంధ్రోద్యమము

నల్లగొండజిల్లా ప్రచారము

సభ్యులు

నల్లగొండ ౧౬-౧౧-౪౫ మొదలు ౨౦-౪౫ వరకు

ఈక్రింద నుదహరించిన ఆంధ్రజన సంఘోద్ధారక మహాశయులందరుసభ్యత్వచందా దయతో నొసంగినారు.

శ్రీయుత అయ్యంగారు
- ,, వెంకటరామయ్య వైద్యగారు
- ,, అమ్నాజీగారు
- ,, డాక్టరుగారు
- ,, చన్నకిషన్ రావుగారు
- ,, హనుమంతుడుగారు
- ,, పో. ముత్తయ్యగారు
- ,, ఓ. మల్లయ్యగుప్తగారు
- ,, కంపెనీ వీరమల్లుగారు

ఇంకా కొబోవువారెందరో యున్నారు.

ఆర్య సౌభ్రాతృత్వము

ఇచ్చటి వైశ్యయువకమండలిలో ఒకమాసం దినములనుంచి ప్రబోధమూలమున వర్తకసంఘస్థాపనార్థము సంచలనముగల్గి అబాన్ (౯) వ తేదినాడు కార్యనిర్వాహకుల నెన్నుకొనుట కార్యప్రణాళిక సిద్ధపరచుట మున్నగు విషయమాలోచించుకొరకు సమావేశము ఏర్పరపబడినదని తెలియుచున్నది

గ్రంథాలయము

ఆంధ్ర సరస్వతీనిలయం కార్యదర్శిఅగు శ్రీయుత నాయుడుగారు కార్యాంతరమున గ్రామాంతరం వెళ్లుటచే సహాయ కార్యదర్శిఅగు శ్రీ పాండురంగారావుగారిని పై నాయుడుగారిస్థానే కార్యాచరణమునకు నెన్నుకొనిరి.

కార్యనిర్వాహక సభ

ఆంధ్రజన సంఘనియమములందు క్రమసంఖ్య ౧౫-౧౬ నియమముల ప్రకారము అధికారానధికార సభ్యులు సమావేశము కాని కారణమున మూడవమారు చ ౩-౧౨-౪౫ తేదిన ఏర్పరచబడినది.

ఇట్లు
జిల్లా ప్రచారకుడు

చక్కెర ఫ్యాక్టరీకి ౬౫ లక్షలు

ఇటీవలనే నిజామాబాదులో ౬౫లక్షలరూపాయిలు వ్యయపరచి నిజామాబాదులో నొక చక్కెరఫ్యాక్టరీ నెలకొల్పుచున్నటులను, రాజా ధర్మరాజగిర్జీగారు మేనేజింగు ఏజంటుగా నియమింపబడినటులను, తదితరులు భాగస్థులుగా చేరుటకు అభిప్రాయపడుచున్నటులను తెలియుచున్నది

రైతులదుస్థితి

(విలేఖరి)

నందివనపర్తి, ౯-౯-౩౬:— ఈగ్రామమునకు చుట్టుపట్ల పల్లెలలోను రెండుమూడు నెలలనుంచి వర్షములులేక బావుల ఆధారముమీద పండుపరి, జొన్నవగైరా పూర్తిగా వాడిపోవుచున్నవి. బావులలోనీళ్లు అందుటలేదు. కొన్నిబావులు పూర్తిగాఎండిపోయినవి. ముందుగావేసిన ఆముదపుపైరులు మాడిపోవుచున్నవి. వర్షముకురియునేతలతో అలికినఆముదపువిత్తులు వర్షములేక మొలకెత్తలేదు. పశువులకు మేతచాలా యిబ్బందికలుగుచున్నది. గడచినసంవత్సరము చొప్ప అధారమైనది. బీదరైతులకు ఆదికూడాలేకపోవుటవల్ల పశువులను మేపుట చాలాకష్టతరముగా యున్నది వరకులుకొలి పరిస్థితులుతిలకించి తమతమ పెట్టుబళ్లు తగ్గించుచున్నారు. ఇచ్చటిరైతులకు వర్షమేఆధారము యిటువంటిస్థితిలో బీదరైతులు భుక్తికేమాడుచు ముందువచ్చుకిస్తులకు ఎటులసరిపుచ్చగలమా అని విచారించుచున్నారు జాగీరుయుద్యోగులు రైతులయొక్క కష్టములు పరిశీలించి న్యాయపరిశీలనచేసి రైతులనుయుద్ధరించుట ముఖ్యావశ్యకము.

సిరిసిల్లలో

(ఒక విలేఖరి)

౨-౧-౪౫ ఫ.

ఈసంవత్సరము అతివర్షములవల్ల పునాసపైరులకు అమితనష్టము కలిగినది. వరిపైరులకు నల్లటిరెక్కలుంగల పురుగు తగిలి పొలములన్నియు తెల్లగా అగుపడుచున్నవి. చేటివరకు వర్షములు తగ్గనందున రబ్బీసాగుకై యున్నుట్ల ప్రారంభము కాలేదు

పెద్దపల్లి హరిజనులలో క్రైస్తవప్రచారము

[ఒక విలేఖరి]

౨౯-౧౧-౪౫ ఫ.

ఈగ్రామము కరీంనగరు జిల్లాలోని ౧ల్ హైదరాబాదు రైల్వేలైనులో నున్నది ఇచ్చట శ్రీ రాజా శివరాజ్బహద్దరు యొక్క జాగీరు రైల్వేస్టేషన్ తహశీలుకచ్చేరి, న్యాయస్థానము పాఠశాల దవాఖానా, పోలీసు స్టేషన్ తపాలా పోస్టు ఆఫీసు మరియు కరోడ్గిరి యిదియున్నియు గలవు గృహసంఖ్య ౪౦౦౦ జనసంఖ్య ౧౦౦౦౦ గలదు. ఇక్కడ దవత ఖాన్యపుమండికూడ గలదు. వ్యాపారస్థులు స్థితిపరులుగా నున్నారు ప్రతిదినము బీటుజరుగును. ఇక్కడిహిందువులు చాలమట్టుకు విద్యావిహీనులు. పెద్దపల్లి చుట్టుగ్రామాదులలో హరిజనులసంఖ్య వేలకొలది గలదు. వీరలలో మూడుజాతులు వేరువేరుగనున్నవి, ౧ మన్నెపువాండ్రు, ౨ మాదిగలు. ౩యెరుకులవాండ్రుగను వీరలయొక్క మాతృభాష తెలుగు. మొదటిరెండుజాతులవాండ్రు వ్యవసాయము, మరియు కూలినాలి చేసి జీవింతురు. మూడవవాండ్రు [యెరుకుల] పందులనుపెంచియు, భిక్షము అడుగుకొనియు జీవింతురు.

పెద్దపల్లి మరియు చుట్టుపట్టుగ్రామాదులలో మన్నెపువాండ్రు క్రైస్తవులైనారు. ఈక్రైస్తవులు సుమారు 30 సంవత్సరములనుంచి యిక్కడనే ప్రచారము చేయుచున్నారు. ఆమెరికన్ మిషన్ వాండ్రుకూడ సుమారు ౩ సంవత్సరములనుండి ప్రచారము మాదిగవాండ్రలో చేయుచున్నారు. ఇక్కడి మాదిగవాండ్రను సుమారు ౫౦౦ మంది క్రైస్తవులలో కలిసినారు, మన్నెపువాండ్రకు ఒక గిరుజానేర్పాటు చేసినారు అందులో ప్రతిదినము భజనచేయుచుందురు. వీరల పిల్లలకు, రాత్రిపూట చదువుచెప్పుదురు! ఇతరసహాయముకూడ చేయుదురు. ఇక్కడ ఇప్పుడు ఇద్దరు క్రైస్తవస్త్రీలు ప్రచారము చేయుచున్నారు.

వైద్యప్రముఖులకు సన్మానములు

పండితులు హైదరాబాదు
ఆయుర్వేద సంఘకృషి మెచ్చుకొనుట

౧౦-౯-౧౯౩౫ తేదీ శుక్రవారము సాయంత్రము 6 గంటలకు "కవిరాజ ఫార్మసీ, ఘాలిపేటమండి" ఆయుర్వేద పండితులగు, డాక్టరు టి.పి.వి. శర్మ, ఎ.వి., ఎం.ఎ.సి., (సాతు ఇండియన్ ఫార్మస్యూటికల్ లిమిటెడ్ వారి మేనేజింగ్ డైరెక్టరు)గారును మదరాసు సిద్ధాయుర్వేద కళాశాలకు వెనుక ప్రధానాచార్యులు]గారికిని పంజాబు నివాసులగు డాక్టరు "కవిరాజు" ఆర్.ఎస్. బేడేకరు. డి. ఎ. వి. ఎం. ఎ వి. యస్ [లాహోరు] "వైద్యవాచస్పతి" గారికిని స్వాగతమీయఁబడెను. సభ్యులును, అతిథులును యథారీతిని ఫలాహార తాంబూలాదులతో సత్కరింపబడిరి. పై సభకు పండితులగు డాక్టరు ఎస్. డి. జోషి, బి.ఎ. "ఆయుర్వేద తీర్థగారు" అధ్యక్షత వహించిరి.

శ్రీమాన్ పండిత వరదాచార్యగారి ప్రార్థనతో సభాకార్యక్రమము ప్రారంభమయ్యెను. ప్రార్థనానంతరము సంఘకార్యదర్శులు అధ్యక్ష, అతిథులను సభ్యులకు పరిచయము కలుగజేసి పండితులకై సంస్కృతమున వ్రాయబడిన స్వాగతపత్రములను చదివిరి. వెంటనే అధ్యక్షులను పుష్పమాలాలంకృతులుగ చేసి స్వాగతపత్రములను సమర్పించిరి.

తరువాత కవిరాజ, ఆర్. ఎస్. బేడేకరు డి.ఎ.వి.గారు సమాధాన మొసంగుచు నీక్రింద విధముగ నుపన్యసించిరి.

మీతోబాటు ఆయుర్వేదాభివృద్ధికై నా శక్తి వంచనలేక పాటుపడుటకు సమకట్టుకొని ఎల్లప్పుడును సిద్ధముగ నేయున్నాను. అట్టి మీతోటి సోదరుడనైన నాకు ఏనాటికయిననూ యిక ఈ స్వాగతమేల? ఇంతటి గొప్ప సన్మానమేల? కనుక ఇట్లు సన్మానించుటయందు సంఘసభ్యులను మీవంటి పెద్దల సంకల్పము గ్రహాము ను దయను వెల్లడిపరచుచున్నదని నమ్ముచున్నాను.

తరువాత మీ సంఘముయొక్క ఐకమత్యమును, విద్యాకలతులు సక్రమముగను నిర్వహించుటయును చూడగా చాల ఆనందకరముగనున్నది. అట్లుండ ఇక్కడ వైద్యులుగల పండితసంఘమునందు నేను వేడుకగ కూర్చుండుటకు గొప్ప గౌరవమునను అదృష్టమునను, కలిగిన యవకాశముగాతలచి ఇప్పటినుండియే నాకీసంఘముతో మీతోబాటుండి ఆయుర్వేద సేవ చేయవలెనని ఉత్సాహము కలుగుచున్నది. [కరతాళ ధ్వనులు].

నాకిట్టి గొప్ప ఉత్సాహము పుట్టించినట్టి ఈ సంఘమువారికిని, నేటి సభికులకును మరల అనేక కృతజ్ఞతా వందనములు సమర్పించుచున్నాను. (కరతాళధ్వనులు)

తరువాత పండిత శర్మగారు స్వాగతమునకు సమాధానమొసగుచు సంస్కృతమున నిట్లుపన్యసించిరి. సంఘకార్యదర్శులే దానిని హిందీలోనికి అనువదించిరి.

మా తోటి గొప్పపండితులతో నిండియున్న ఈ సంఘమున నా బోటి స్వల్పజ్ఞునకింతటి సన్మానము జరుగుటకు నా భాగ్యముగాని అదృష్టముగాని వేరొండుండదేమో. ఈ గౌరవమంతయు ఆయుర్వేద శాస్త్రమునకు కూడ చేసినట్లు తలంచెదను.

తరువాత మీ సంఘము యొక్క ఐకమత్యమును, కార్యదీక్షయు నాకెంతయు సంతసము గూర్చుచున్నది. ఇట్టి ఐకమత్యముతో పనిచేసినచో కష్టములును, ఈ వైద్యసంఘములలో క్రమముగాక పనిచేయు నిర్వాహకులును, ఆనేక తరములు అభివృద్ధితోనుండి కీర్తి ప్రపంచమున ప్రఖ్యాతమగుటలో సందేహము లేదు. కనుక ప్రతివారును ఐకమత్యముతో తమశక్తి వంచన లేక సంఘసేవచేసి ఆయుర్వేదమును వృద్ధిపరచ

మీ సంఘము యొక్క ఆరోగ్యము ప్రకాశించుచున్నదని మేమెరుగుదుము. వారితోబాటు శాస్త్రము చదివిన విద్యార్థులను గొప్ప వైద్యులనుగ తయారుచేయునని అనుకొనుచున్నాను. అట్లే దేశమంతటను ఆయుర్వేదమును ప్రచారము చేయును గొప్ప యభివృద్ధితో ఈ సంఘము అనేక సంవత్సరములు జీవించునుగాక! అని యాశించుచు నేడు మీరొసగిన సన్మానమునకు అనేక కృతజ్ఞతాభివందనముల నర్పించుచున్నాను.

తరువాత సమాధానమునకు వేరొకరు కార్యక్రమములను అనుకూలమున వివరించుచు పండితులు వెలపెట్టిన సంఘమునకు కైకమత్యము ప్రత్యేకమగు విషయమును వివరముగ స్పష్టపరచుచు కార్యదర్శిగారు మాట్లాడిరి.

తరువాత అధ్యక్షుల యనుమతిని పి.వి. వరదాచార్యులు "వైద్యభాస్కర"గారు అతిథులపై సంస్కృతమున తాము రచించిన కవితను చదివిరి. అంతియేగాక అతిథులను గురించిన కొన్ని వివరములను తెలియపరచిరి.

అనంతరము ఇష్టాగోష్ఠితో అధ్యక్ష, అతిథులకును, సభ్యులకును ఫలాహార తాంబూలాది సత్కారములు జరిగినవి. తరువాత సంఘోపాధ్యక్షులగు డా. పి.బి.ఏ. ఆచార్యగారు అతిథులకును, అధ్యక్షులకును, నాటిసభకు విచ్చేసిన సభ్యులనెల్లరను పరిచయము గావించిరి.

మంగళములతోను కార్యదర్శిగారి వందనములతోను సభ ముగిసెను.

కార్యాలయము హైదరాబాదు ౧౩-౯-౧౯౩౫	డా. పి.బి.ఏ. ఆచార్య ఎ.వి. ఎ.వి. [ఉపాధ్యక్షుడు] [ప్రచురణ శాఖాధికారి]

నోటు — ౨౦-౯-౧౯౩౫ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కార్యాలయమున ఐదవ నియమిత సమావేశము జరుగును. గనుక సభ్యులు, వైద్యసోదరులును విచ్చేయ ప్రార్థితులు.

ఆంధ్రసోదరీసమాజము వార్షికోత్సవము

ధాత సం॥ నిజభాద్రపద శు॥ 1 ఆదివారం ౨౦-౯-౧౯౩౫ పగలు రెండుగంటలనుండి శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయ మందిరమున వార్షికోత్సవసభ శ్రీమతి రుక్మిణమ్మగారి యధ్యక్షత క్రింద జరుగును. ఉపన్యాసములు, పాటలు, ప్రహసనములు జరుగును. విదుషీమణులు సకాలమునకు దయచేయ ప్రార్థితలు.

ఇట్లు విన్నవించు

కోనాలక్ష్మి సీతాయమ్మ	బద్దకొండ వెంకటమ్మ
అధ్యక్షురాలు	కార్యదర్శిని

చెఱువులనిర్మాణము లు

నల్లగొండజిల్లాలో పేరూరు గ్రామములో గాజకాల్వను బాగుచేయుటకు రూ ౬౦౦౦ లు ఖర్చుచేయుటకు ప్రభువుగారు అనుమతించినారు.

వరంగల్లుజిల్లాలోని అనవేలు గ్రామములో ఎల్లమ్మచెఱువు బాగుచేయించుటకై రు ౩౪౬౦ లు ఖర్చుచేయుటకు ప్రభువుగారు అనుమతించిరి.

క్రొత్తరోడ్ల నిర్మాణము

ఉస్మానాబాదు-షోలాపూరురోడ్డు పైవంతెన కట్టించుటకై రూ ౧౬౦౦౦౦ లు ఖర్చుచేయుటకు ప్రభువుగారు అనుమతినిచ్చినారు. పని జరుగుచున్నది. ౬ నెలలకాలములో ముగియునని తలంచుచున్నారు.

హనుమకొండకు గంటస్తంభము

హనుమకొండలో గంటస్తంభము [క్లాక్ టవర్] నేర్పరచుటకు ప్రభువుగారు అనుమతినొసగినట్లు తెలియుచున్నది. ఇకదానిని స్థాపించుటకు తగినచోటును నిర్ణయించుకొనుటకై యత్నించుచున్నారు.

నిజాంరాష్ట్రాంధ్ర వైశ్యసంఘాభివృద్ధి యత్నము

ద్వితీయసభలో తాత్కాలికసంఘస్థాపన

(స్వ. వి.)

మొన్న ౧౧ ఆగస్టు ౧౯౩౫ అమావాస్యనాడు సాయంకాలము 5 గంటలకే హైదరాబాదు నగరమందలి అక్కన్నమాదన్నల లో శ్రీవిశ్వనాథం రాఘవయ్య శ్రేష్ఠిగారివారిలో హైదరాబాదునగరపు ఆర్యవైశ్యుల ద్వితీయసమావేశము జరిగెను. ఫీల్ఖానాలో ఆంజనేయదేవాలయమందు గత అమావాస్యనాడు జరిగిన సమావేశములోకంటె రెండింతలమంది జనము వచ్చియుండిరి. శ్రీవైశ్యులు ౧౦౦-౧౨౦ మందియు, మతీ నల్లకొండ బ్రాహ్మణులు ను వచ్చియుండిరి. కన్యకాపరమేశ్వరీ దేవాలయకార్యదర్శి గుర్రం గిరిజప్పంలుగారు అధ్యక్షత వహించిరి. నా మంది విద్యావశ్యకతనుగూర్చియు, వైశ్యసంఘ స్థాపనావశ్యకతనుగూర్చియు ఉపన్యసించినతర్వాత, శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు సభలో పెద్దలచేవిన్న కొనబడిన తాత్కాలిక వైశ్యసంఘసభ్యులపేర్లను చదివి వినిపించిరి. ఇట్లు తాత్కాలిక వైశ్యసంఘము స్థాపితమయ్యెను. మున్ముందు ఈవిధముగ ఇంకను సమావేశములు చేసి ఆలోచనలు చేసి స్థిరసంఘము నేర్పరచుటకు యత్నించవలెను.

రేవులకు సమీపమునందున్న హైఫా ఓడరేవు (Port) ప్రతియొక వ్యాపారకేంద్రముగా పరిణమించుచున్నదను విషయమును మరువకూడదు. ఇదిగాక యిది ఎరువులు లభించు ఘనమైన కేంద్రము. సమరసమయమున ఏ ఇతర స్థలము నుండైనను ఇతరులకు లభ్యముగా చమురులభింపజాలదు. ఇటువంటి పరిస్థితులలో హైఫా యొక్క ఆర్థిక ప్రాముఖ్యమైనదో మీరు గమనింపదగును. అదియు, హైఫాలమధ్య రైలుమార్గము నిర్మింపబడినయెడల సూయెజ్ కాలువకు రాకపోకలకు ఒక నూతనమార్గమేర్పడును."

కర్నల్ వెడ్జ్ వుడ్ గారు (కన్సర్వేటివుపార్టీకి జెందినవారు) క్రిందివిధముగ నుడివిరి.

"యూదులను, అరబులను, యూదుల ను, వారి పరిస్థితులయందు వదలివైచినచో, కలహముకొరకు కారణమేలేదని మీరెరుంగుదురు. అప్పుడు శాంతియుతమైన వాతావరణము విచ్ఛిన్నమైననేగాని పరదేశీయులకు తమ ఉద్దేశ్యములను నెరవేర్చుకొను అవకాశములభించదు. మేము పాలస్తీనుదేశము యూదులకై ప్రత్యేకింపను న్నటుల కొందరభిప్రాయపడెదరు. నిజమైన పంగతేమంటే మా, మీ, జీవితములందు ఈ "రక్షణ" (Mandate) కంటె నెక్కువ సహాయకారియైనవిషయము బ్రిటిషు సామ్రాజ్యమునకు వేరొకటిజనింపలేదు. నూతన సైనిక కార్యప్రణాళికకు పాలస్తీనుమునకనివార్యమని మనమెరిగినచో మిక్కిలి లాభదాయకము."

తరువాత వారు కుస్తుంతునియా [Constantinople] గురించి ఈక్రిందివిధముగ మాట్లాడిరి.

నూతన విమానబలము కుస్తుంతునియాకుండు కేంద్రప్రాముఖ్యము తగ్గించినది. రాబోవు ప్రపంచసైన్యసమస్యల తీర్పుగావించుకేంద్రము ఇప్పుడు వేరొకమార్గము అనగా సూయెజ్ కాలువయైనది. పాలస్తీనునందు నివాసమేర్పరచుకొనువారలకు మనము యూదులను ప్రోత్సహింపవలయును.

మాల్టానుండి కార్యము నెరవేరజాలదు. దీనికంటె నెక్కుడైన, సంపూర్ణభద్రతగల వేరకేంద్రమొకటి మనకవసరము. ఈకేంద్రము సామ్రాజ్యమునకు ఇంగ్లాండునుండి ఉత్తరదేశములకు పోవుటకు కలుగవలయును. ఈస్థలమందు నిర్భయముగా విమానములాగవలయును. అల్బెన్బ్రభువుగారు ఖుర్దుస్తానుజయించినందున మనకిట్టికేంద్రము ఇంతవరకులేనిది లభించినది, ఇతడు సైనికబలమును దెచ్చి పాలస్తీనులో తిరిగెను పాలస్తీనును జయించి సూయెజ్ కాలువవిషయమున హృదయశాంతికొసంగెను.

ఈజిప్టు ఆక్రమించి ఒకవైపునుండియే సూయెజ్ కాలువను రక్షించుచుండుట చాలదు. పాలస్తీనుయందు మాయధికారము గట్టిగా నిలిచియుండుటయేగాక బాడీసమయమున సూయెజ్ కాలువను రక్షించినందులకు శక్తులైనవారు అచ్చట నివాసమేర్పరచుకొనుట, మనకత్యంతావసరమైనవిషయము."

అరబులుగోరు ప్రజాస్వామిక హక్కులు

మిస్టరు అరుముసగోరు [డొమినియనుల మంత్రి] గారొక ప్రశ్నకు ప్రత్యుత్తరమీక్రిందివిధముగ నొసంగిరి.

"అరబుల కోరికలివి—యూదులరాక సంపూర్ణముగా నాపబడవలయును. భూములవిక్రయము జరుగకూడదు. ప్రస్తుతముండు ప్రభుత్వపద్ధతి నంతమొందించి దానిస్థానే ప్రజలచేత నెన్నుకొబడిన, యొకఅసెంబ్లీ అధికారమునకు లోబడియున్న ప్రభుత్వము నిర్మింపబడవలయును. సత్యమైనసంగతి ఏమంటే, ఈకోరికలుదీర్చ మేము శక్తి రహితులముగానున్నాము.

మిస్టరు టి విలియమ్సు [లేబరుపార్టీ] ఈ సందర్భమున నుడివిన సంగతి పాలస్తీనునందు సమ్మెసంఘమువారారంభించిన సమ్మె ఇతరదేశములందు సామాన్యముగా సమ్మెలతో సంబంధముగల కార్మికులపని సమయము తగ్గుదల లేక వారి ఇతరకష్టములను బాపు సమ్మెలకు పోలికగలదిగాలేదు. ఇది జాతీయోద్యమమునందవలంభించిన రాజకీయ పద్ధతి. దీనిఉద్దేశ్యము యజమానులకును, యూదులకును ప్రత్యేకమైన ప్రతికూలతగాదు. సంపూర్ణముగా "రక్షణ" ప్రభుత్వపద్ధతిని, దక్షణ్యప్రభుత్వము నూడదెరుకు నుద్దేశ్యముతో నారంభింపబడినది

అరబు సమ్మెనాయకులుకోరునదేమి? వారి కోరికలు యూదుల రాక నాపుట, భూముల అన్యాక్రాంత పద్ధతిని నిర్మూలించుట, ప్రజాస్వామిక ప్రభుత్వము స్థాపించుటయని, నాస్నేహితులగు మిస్టరు అరుముసగోరుగారు చెప్పియున్నారు. ఈఅవసరములు "రక్షణ" ప్రభుత్వోద్దేశావసరములకు ప్రతికూలముగా నుండుటయేగాక, స్వయముగా అరబు కార్మికులకు, రైతులకు నిజమైన లాభములకు ప్రతికూలముగా నున్నవి.

[సశేషము]

"తనమాతృభాషాజ్ఞానము లేనివాఁరు ఏ యుని
ఏమనవలెను?
అతనిని భారతీయుడని
చెప్పవచ్చునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఏనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 11. | Thursday 17—9—1936 | No. 38

ఉద్దేశ్యము

భారతదేశమునందన్ని జాతులవారును పాలస్తీనునందలి స్వాతంత్ర్యోద్యమమును బాగుగా గమనించుచున్నారు. కొన్ని ప్రాంతములందు, పాలస్తీనునందలి పరిస్థితులు, మహమ్మదీయులకును యూదులకును మతావేశముచే నేర్పడినవని భావించుచున్నారు గావున, నిజమైన పరిస్థితులను దేశీయులకు వెల్లడించుట అత్యంతావసరము. ఈ సమరము మతావేశముచే జనింపలేదనియు, ఇక ప్రత్యేక శాఖకు చెందలేదనియు పరిస్థితులను గమనించిన విదితము కాగలదు. ఇది అరబుజాతి బ్రిటిషుసామ్రాజ్య దాస్యమునుండి విడుదల జెందుటకు గావించుచున్న పోరాటము. ఇందలి విషయములు గమనించినతర్వాత ఆంగ్లేయసామ్రాజ్యపు అంతరంగిక, కార్యక్రమముగూడా నెంతయో వెల్లడియగును. ఇందలిపరిస్థితులను తూచి, మనదేశమునందలి, కొన్ని సంగతులను ముఖ్యముగా హిందుమహమ్మదీయ సమస్య తత్వమును బాగుగా గ్రహింపగలుగుదుము. పాలస్తీను సమస్య, వారి దేశస్వాతంత్ర్యసమస్య. దేశము వశముగాని జెందినవారు తమ దేశములో తాము అధికారము వహింపవలయునా, లేక అసమర్థులై, ఇతరదేశీయుల సామ్రాజ్యముక్రింద అణగిపోవలయునా యను సమస్యను పాలస్తీను పరిస్థితులు వెల్లడించును. మన దేశీయులు పాలస్తీను సమస్యను బాగుగానెరింగి, సరియైన విశ్వాసాభిప్రాయములజెందునందులకు గాను గ ... తేదీన, బ్రిటిషు పార్లమెంటునందు పాలస్తీనునుగూర్చి జరిగిన చర్చ సందర్భమున, బ్రిటిషుప్రభుత్వ మంత్రులచేతను, మరియు ఇతరసభ్యులచేతను ఒసంగబడిన ఉపన్యాసములనుండి కొన్నిభాగములను క్లుప్తముగ వి క్రింద నొసంగుచున్నారము.

కాంగ్రెసు స్థాయి సంఘముల యొక్క విదేశాంగ (Foreign relation) శాఖ యుద్ధప్రతికూల సమస్యయందు పనిచేయుచున్న డాక్టరు ... గారికి మిక్కిలి కృతజ్ఞతనర్పించుచున్నాము. వారి ఉపకార మాదేశీయులకు శ్రేష్ఠమైనది గాదు.

పాలస్తీను స్వాతంత్ర్యోద్యమ రహస్యము

కాంగ్రెసు స్థాయి సంఘమువారి ప్రత్యేక కరపత్రములో వ్యాఖ్యానము

పాలస్తీనులో క్రొత్త ప్రభుత్వపద్ధతి బ్రిటిషు ప్రభుత్వమునకు లభించిన ఆజ్ఞ (Mandate) యారంభము

మిస్టర్ హెన్రీ మాల్కెంగారు (లేబరుపార్టీసభ్యుడు) ఉపన్యసించుచు నీ క్రిందివిధముగ నుడివిరి.

"ప్రపంచ యుద్ధసందర్భమున, అరబ్బుదేశీయులకు కొన్ని వాగ్దానములు గావింపబడిన విషయము సత్యము. నేనిప్పటికి నివాగ్దానములందలి అముగునకు మట్టలేదు. కాని రెండు విశ్వాతజెందినట్టి ప్రభుత్వములు మరియు వారితో కలసి పనిజేయుచున్న ప్రభుత్వములు పాలస్తీను దేశమును ఎన్ని మోజాతులకు, ఒకటే సర్వాయము అధీనము గావించునందుల కొప్పుకొనియుండిరి. దీనికికారణము మన సైనిక అవస్థలు, ఈవాగ్దానముల కారణముచే మన మొక చిక్కులో బడిపోయినామను అనుమానము నిస్సందు లాయడుజార్జిగారు క్రిందివిధముగ వక్కాణించిరి. [వీరు యూరపు సంగ్రామ సమయమున, ఆంగ్లేయ ప్రధానమంత్రిగా నుండిరి. ఈకారణముచేత నీవిషయమునందు వీరికి అత్యంతాయుక్తమైన స్థానము లభించుచున్నది]

"లాయడు జార్జిగారి ప్రకటన గావించిన ఘడియ, ప్రపంచయుద్ధమునందు మనకు మిక్కిలి క్లిష్టమైన సమయముగా నుండెను.

నేను, గౌరవనీయులగు మీకు, అరబులకు వాగ్దానములు గావింపబడిన పరిస్థితులను స్పష్టము చేయ నిలంచుచున్నాను. ఫ్రాన్సు దేశీయ సైన్యము ఆజ్ఞలను శిరసావహింపక నిరాకరించినది. ఇటలీసైన్యమునందు, సమరశక్తి అంతరించియుండెను. అంతవరకు, అమెరికా సంయుక్త రాష్ట్రములు, మనతో యుద్ధమునందు పాల్గొని సహాయము చేయునందులకు, నియమపూర్వక నిశ్చయము చేసికొనియుండలేదు. ఇట్టి పరిస్థితులయందు ఏవిధముగనైనను మనతో సమకూలించి సహాయము గావించువారిని సంపాదించుటకంటె వేరేమార్గమేమియు లేకుండెను. ప్రపంచవార్తలను, పరిస్థితులను గమనించిన తదుపరి మనకు యూదులసహాయము లేనిది, ఏమియు సాగదను నిశ్చయము కలిగినది. పరిస్థితి విలక్షణముగను జెందునందులకు కారణము మా దురుద్దేశ్యమైనను, లేక మోసబుద్ధియైనను గాదని మహాశయులైన సభ్యులకు నివేదింప దలచుచున్నాను. అరబుదేశీయులకు ప్రతికూలోద్దేశ్యముండుటయను కాశమేలేకుండెను. మా నూర్ల వేలసంఖ్యాకుల సైన్యములు, టర్కీనుండి అరబు దేశీయులను విముక్తి గావింప. సమరరంగమునందుండెను. ఇట్టిసందర్భమునయందు, స్థిరమైన ఆలోచన చేసినతర్వాత, ప్రపంచమునందు గొప్ప శక్తియుతమైన యూదుజాతి ముందర నీ ప్రశ్నను నిలిపితిమి. ఇంతకు పూర్వము యూదులు అమెరికా, రష్యా దేశములయందు వారికిట్టి కష్టపరిస్థితులలో సహాయము గావించియుండిరి. [రష్యా, మమ్ములను నొంటరిగా విడిచి, పోయిన సమయమున] ఇటువంటి క్లిష్టసమయమున మేము అలైసు [Allies] ముందర పాలస్తీను దేశమును "యూదులజన్మస్థానము"గా ప్రచురించు అభిప్రాయము నుంచితిమి. ఫ్రాన్సు, ఇటలీ, అమెరికా, మరియు ఏకీభవించియున్న ఇతరజాతులన్నియును అంగీకరించెను. జాతిసమితియందుగల ఇతరరాజ్యములు గూడా దీనికి అంగీకరించినవి. మిగిలినవారు యూదులు—యూదులు, హార్థికముగా వాగ్దానముగా నింపుటవబడిని సంపూర్ణముగా వినియోగించి, మావిజ్ఞాపన నంగీకరించిరి. ఆంగ్లజాతి తమజయములకు, సుప్రసిద్ధ యూదు మార్గదర్శకుడైన డాక్టర్ వాయిస్‌మానుగారి, గొప్ప మేధాశక్తికి ఎంత కృతజ్ఞత నర్పింపవలసియున్నదియు మీరెరుగుదురో లేదో దైవమునకు విదితము. మా పెద్ద ఫిరంగులు, కొన్నియంత్రములు వ్యయమైపోయి, మా యుద్ధకార్యము స్తంభించిపోవు సమయ మాసన్నమైనప్పుడు ఈ శాస్త్రనిపుణుడు, దైవమొసంగిన తన మేధాశక్తిని వినియోగించి, ఈ చిక్కును విడదీసి, మా ప్రాణములను రక్షించెను. యూదులలో మాకు సహాయము గావించినవారు, సైనికపాలింపబడిన డాక్టరుగా లెక్క చేయవలసివలదు, ఎందరో యూదుమహాశయులు మాకు సహాయము జేసియుండిరి. యూదుజాతి మాకుచేసినమేలు ఎంతయో గలదు. ఆజాతిని నేడు మేము మరచి బాధ్యతనుండి సగౌరవముగా దప్పించుకోజాలము."

ఆంగ్ల సామ్రాజ్యాధికారమున పోవ్వరాజ్యముల కేటిస్థానము?

మిస్టరుపేర్సి [కన్సర్వేటివు పార్టీ] డొమినియను, మరియు నౌకాదళ, మంత్రిగా నున్న వారీవిధముగ నుపన్యసించిరి.

"బ్రిటిషు సామ్రాజ్య రక్షణకు సైనిక దృక్పథముతో గమనించిన, పాలస్తీను కెంతయో ప్రాముఖ్యతగలదు. అందునగరములి ఇరుపదార్ల విషయమున కలప్పంగ కేంద్రీకరింపబడిన ప్రాముఖ్యతగలదో, ఇంగ్లాండు, ఏషియా మరియు రష్యాదేశములమధ్యనిమానవమార్గము (Airways) కేంద్రముగా పాలస్తీనుకు అంత ప్రాముఖ్యము గలదు రోము సముద్ర మార్గ సమస్యల ననుసరించి వ్యాపారదృష్టితో గమనించిన, దీని ప్రాముఖ్యత మరింత హెచ్చినది. బ్రిటిష్, పాలస్తీను మరియు ఈజిప్టు యధీనమునందున్న ప్రభుత్వమునకు సూయజుకాలువ (Suez canal) ద్వారములు వారికి శాశ్వతముగా తెరవబడియుండుటయే గాక సంపూర్ణముగా ... సముద్రముపైన కూడ అధికారము చెల్లును. చట్టములననుసరించి "రక్షణ" (Mandate) అధికారము గలవారు రోము సముద్రమున వ్యాపార కేంద్రము స్థాపింప నధికారము లేదని చెప్పుకొనినను గాని హైఫా, ప్ర

[౧౧వ పేజీ చూడుడు.]

శ్రీయుత

ఓదూరు వేంకటసుబ్బయ్యగారు

[వీరు హైదరాబాదు నగరమందలి సుల్తాను బజారులోని బాలికలకున్న విద్యాశాలలో ప్రధాన సహాయోపాధ్యాయులు "మాతృభారతి" యను బాలికల యొక్క శిక్షిత మాస పత్రికకు ప్రధాన సంపాదకులు]

శ్రీమతి

వ. సుందరమ్మగారు

[వీరు హైదరాబాదు నగరమందలి సుల్తాను బజారులో బాలికల ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయిని "మాతృభారతి" మాసపత్రికకు సంపాదకురాలు]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.